సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
మంగళవారం 23, ఏప్రిల్, 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

## సివిల్ సర్వీస్ లో ర్యాంక్ సాధించిన అలేఖ్యను అభినందించిన జిల్లా కలెక్టర్ వి. పి. గౌతమ్



2లో

# జలదారకు కన్నమేశారా?

## జపాన్ మోటర్లతో తోడేస్తున్నారా..?




2లో

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్:**
గంగమ్మను ఒడిసి పట్టాలంటే 100 నుండి 300 అడుగుల లోతున బోర్లు వేస్తే సరిపోతుంది,మరి పాతళ గంగను పట్టుకోవాలంటే సుమారు 1000 నుండి 2000 అడుగుల లోతులో పట్టకోవాలి. గంగకు, పాతళ గంగకు తేడా ఏమిటి, గంగమ్మ మన అవసరాలను తీర్చుతుంది. సాగు, త్రాగునీటికి ఉపయోగపడుతుంది. వేసవి కాలంలో గంగమ్మ అడుగంటుతుంది ఆ సమయంలో ప్రజలు పంటలు సాగు చెయ్యరు. ప్రజలకు త్రాగు నీటి కష్టాలు ఎదురవుతాయి. మరి పాతాళగంగ తరాలు మారినా, యుగాలు తరిగినా పాతళ గంగ అడుగంటదు.

1000 నుండి 2000 అడుగుల లోతులో ఉన్న జలదారను కనిపెట్టిందెవరూ..?

సాగు,త్రాగు బోర్లకు అందని నీరు..ఇక్కడి బోర్లకు ఎలా అందుతున్నాయి.

మున్సిపాలిటికి కట్టేదెంత...?

ఒక్కో బాటిల్ పై ఎంత టాక్స్ మున్సిపాలిటీకి చెల్లించాలి

## ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థిపై కొనసాగుతున్న సస్పెన్స్



**సోమవారం బెంగుళూరులో ఖర్గేతో కొనసాగుతున్న కీలక నేతల సమావేశం**

సూర్య ప్రతినిధి ఖమ్మం : ఖమ్మం పార్లమెంట్ సీటుకు కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక అధిష్టానానికి కత్తి మీద సాము గా మారింది నామినేషన్ ప్రక్రియ ముగింపుకు దశకు చేరుకుంటున్నప్పటికి అభ్యర్థి ఎంపిక ఇంకా పూర్తి కాలేదు. జిల్లా నుంచి కీలక నేతలు పోటీ పడుతుండటంతో రసవత్తర పోరు నడుస్తోంది. అభ్యర్థి ఎంపిక అధిష్టానానికి తలనొప్పిగా గా మారింది. గెలుపు అవకాశాలు మెండుగా ఉన్న స్థానం కావడంతో ముగ్గురు మంత్రులకు చెందిన కుటుంబ సభ్యులు పోటీ పడుతున్నారు. పొంగులేటి ప్రసాద్ రెడ్డి, మల్లు నందిని, తుమ్మల యుగంధర్ పోటీ పడుతుండగా మరో వైపు రాయల నాగేశ్వరరావు, పోట్ల నాగేశ్వరరావు, వంకాయలపాటి రాజా, వి. హనుమంత్ రావు, జెట్టి కుసుమ కుమార్ పోటీ పడుతున్నారు.

## కొణిజర్ల మండల కేంద్రంలో బిజేపి రోడ్ షో కి అపూర్వ స్పందన



4లో

## ఏన్కూర్ లో బిజేపి రోడ్ షో కి అపూర్వ స్పందన...



4లో

## నిశితంగా గమనిస్తున్న నిఘా నేత్రాలు



2లో

## గజ్జలకొండ శివ నాగేశ్వరావు కి స్టేట్ లెవెల్ బెస్ట్ ఈఎంటి అవార్డు



2లో

అభినందించిన సంబంధిత అధికారులు మిత్రులు, తోటి ఉద్యోగులు, కుటుంబ సభ్యులు

## బి.ఫాం అందుకొన్న బి.జే.పి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు



2లో

**తాండ్ర వినోద్ రావు కి బీ ఫాం అందజేసిన ప్రభారి**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** బిజెపి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కి పార్లమెంట్ ప్రభారి శ్రీకాంత్ సోమవారం నాడు బీ ఫాం అందజేశారు.

# బి.ఫాం అందుకొన్న బి.జే.పి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు

**మొదటి పేజీ తరువాయి**

జిల్లా బీజేపీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. సేవా రంగంలో ఎంతో అనుభవం గడించి, బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన వినోద్ రావు ఖమ్మంలో అత్యధిక మెజారిటీ తో విజయ దుందుభి మోగించి నరేంద్ర మోడీ సైనికుడిగా పార్లమెంటులో అడుగుపెట్టాలని ఆకాంక్షిస్తూ వారు శుభాకాంక్షలు తెలియజేసారు. వినోద్ రావు లాంటి స్వచ్ఛమైన మనిషి, సేవాతత్పరుడు, పుట్టిన గడ్డకు సేవ చేయాలని తపించే వ్యక్తి కి పోటీచేసే అవకాశం రావడం ఆనందదాయకమన్నారు. ఈ సందర్భంగా వినోద్ రావు మాట్లాడుతూ– తన మీద ఎంతో నమ్మకంతో ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చిన నరేంద్ర మోడీ కి బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా , హెూం శాఖ మాత్యులు అమిత్ షా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి సీనియర్ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి ధర్మారావు లకు ధన్యవాదాలు తెలిపారు. “నా సేవలకు గుర్తింపుగా పార్టీ ఇచ్చిన సువర్ణావకాశం ఇది. ప్రజల్లో మోడీ పట్ల ఉన్న ప్రేమానురాగాలు, అభిమానం ఎంతగానో ఉన్నాయని. రాముడి దయతో, మోడీ ఆశీస్సులతో, ప్రజల దీవెనలతో ఈ సారి ఖమ్మంలో కమలం వికసించడం తథ్యం,” అని అయన అన్నారు.



# సివిల్ సర్వీస్ లో ర్యాంక్ సాధించిన అలేఖ్యను అభినందించిన జిల్లా కలెక్టర్ వి. పి. గౌతమ్



**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే సివిల్ సర్వీసెస్ పరీక్ష–2023 లో 938 వ ర్యాంక్ సాధించిన జిల్లాకు చెందిన సాయి అలేఖ్య సోమవారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ను కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సాయి అలేఖ్య ను అభినందించి సత్కరించారు. సాయి అలేఖ్య బోనకల్ మండలం, గోవిందాపురం (ఎల్) గ్రామ వాస్తవ్యులు కాగా, ఆమె తండ్రి పోలీస్ శాఖలో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేయుచున్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, సాయి అలేఖ్య తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

# నిశితంగా గమనిస్తున్న నిఘా నేత్రాలు

## రింగ్ సెంటర్లో సీసీటీవీ కెమెరాల పునరుద్ధరణ

## పోలీసు నిఘా నేత్రాల నుండి నేరస్థులు తప్పించుకోలేరు.

## విఎం బంజర్ ఎస్ఐ కె. వెంకటేష్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

వియం బంజర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కె. వెంకటేష్ సిసి కెమెరాలను పునరుర్ధరించారు. గత కొన్ని రోజులుగా వియం బంజర్ నాలుగు రోడ్ల కూడలి రింగ్ సెంటర్ లోని సిసి కెమెరాలు టెక్నికల్ ప్రాబ్లంతో పనిచేయడం లేదు. ఈ సమస్యను గుర్తించిన ఎస్సై కే వెంకటేష్ వెంటనే మరమ్మతులు చేయించి సీసీ కెమెరాలను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. క్లిష్టతరమైన తరమైన ఎన్నో కేసులను సీసీ కెమెరాల ద్వారా చేదించడం జరిగిందని అన్నారు. విఎం బంజర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నిఘా నేత్రాల ద్వారా ప్రతిక్షణం పోలీస్ కంట్రోల్ రూమ్ లో



పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు పాల్పడిన తరుణంలో సీసీటీవీ ఫుటేజ్ ద్వారా నేరస్థులను గుర్తించడంలో దోషిగా నిర్ధారించడంలో బలమైన వృత్తాంత సాక్ష్యం అవుతుందని తెలిపారు. అంతేకాకుండా అనుమానితుల కదలికలను గుర్తించడంలో సిసి టీవీ కెమెరాలు దోహదపడతాయని అన్నారు. మండలంలోని ప్రజలు అప్రమత్తమంగా మెలగాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడే వారి కదలికలపై పోలీసు నిఘా ఉంటుందని అన్నారు. జూదం, కోడి పందాలు, గంజాయి వినియోగం వాడకం చట్టరీత్యా నేరమని అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసుల కన్ను కప్పి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టేవారు పోలీసు నిఘా నేత్రాల నుండి తప్పించుకోలేరని నేరం చేసిన వాడు కచ్చితంగా చట్టానికి పట్టు పడక తప్పదని హెచ్చరించారు.

# అలేఖ్య ను సత్కరించిన సీపీ సునీల్ దత్

## యూపీఎస్సీ 938వ ర్యాంక్ సాధించిన రావూరి సాయి అలేఖ్య ను సత్కరించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం సూర్య బ్యూరో**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (యుపియస్సీ) పరీక్షల్లో 938వ ర్యాంక్ సాధించిన రావూరి అలేఖ్య ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సన్మానించారు. సమాజానికి సేవ చేయాలనే తపన,పట్టుదలతో ర్యాంకు సాధించిన అలేఖ్య తో పాటు తల్లిదండ్రులకు పోలీస్ కమిషనర్ స్వీట్లు పంచి అభినందించారు. మధిర టౌన్ పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న రావూరి ప్రకాశ్‌రావు, పద్మశ్రీ దంపతుల కుమార్తె అలేఖ్య ప్రాథమిక విద్య ఖమ్మంలోని త్రివేణి స్కూల్, తల్లాడ, నేలకొండపల్లి, కొత్తూరులోని ప్రైవేట్ స్కూళ్లలో పూర్తిచేశారు. తండ్రి ఉద్యోగరీత్యా వివిధ ప్రాంతాల్లో చదివిన ఆమె ఇంటర్మీడియట్ విజయవాడలోని శ్రీచైతన్య కాలేజీలో, ఉస్మానియా యూని వర్సిటీ బీఏ పూర్తిచేశాక వారణాసిలోని బెనారస్ యూనివర్సిటీ నుంచి రూరల్ డెవలప్‌మెంట్‌లో పీజీ చదివి గోల్డ్‌మెడల్ సాధించారు. అనంతరం హైదరాబాద్‌లో సివిల్స్ కోచింగ్ తీసుకున్నారు. పోలీస్ కమిషనర్ కార్యాలయం జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎస్పీ అవినాష్ కుమార్ పాల్గొన్నారు.





# గజ్జలకొండ శివ నాగేశ్వరావు కి స్టేట్ లెవెల్ బెస్ట్ ఈఎంటి అవార్డు

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

ఖమ్మం జిల్లా మధిర మండలం మధిర పట్టణానికి చెందిన హైదరాబాదులోని జీవీకే ఈఎంఆర్ఐ 108 (మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా) లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఈఎంటి)గా సేవలు అందిస్తున్న గజ్జలకొండ శివ నాగేశ్వరావు కితెలంగాణ స్టేట్ లెవెల్ బెస్ట్ ఈఎంటి అవార్డును సోమవారం జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్విస్ హెడ్ ఎం ఖలీదు మరియు డైరెక్టర్ వెంకటేశం ( ముంబై కమిషనర్) చేతుల మీదగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా 108 ప్రోగ్రామ్ మేనేజర్ జాన్ సైదా భూమా నాగేంద్ర నజీర్ శివకుమార్ మరియు తోటి ఉద్యోగులు మిత్రులు కుటుంబ సభ్యుల శివ నాగేశ్వరావు అభినందించారు.

# జలదారకు కన్నమేశారా?

**మొదటి పేజీ తరువాయి**

అటువంటి పాతళగంగ జలదారగా మన సత్తుపల్లి ప్రాతంలో ఉండటం, ఆసియా ఖండంలోనే మన ప్రాంతం రెండవది కావటం.దీనిని శాటిలైట్ ద్వారా కొందరు శాస్త్రవేత్తలు కనుగొనటం జరిగాయి.అటువంటి జలదారతో కోట్లు కూడబెట్టవచ్చనే దుర్బుద్ధితో కొందరు విదేశీయులు మాజీ ముఖ్యమంత్రి తనయుడు సత్తుపల్లి ఎం.ఎల్.ఏగా ఉన్న సమయంలో కలిసి ఓ ప్రాజెక్ట్‌ను సూచించారు.అప్పుడు ఆయన సున్నితంగా వారి ప్రతిపాదనను తిరస్కరించటంతో వెనుదిరిగారని కొందరు మేదావుల, రాజకీయ నాయకులు నుండి తెలిసిన సమాచారం.తదనంతరం సదరు ఎం.ఎల్.ఎ ప్రజల అవసరార్థం వేంసూరు మండలంలో జలదార సాయంతో పవర్ ప్రాజెక్ట్ రూపకల్పన చేయటం అది అర్ధాంతరంగా ఆగిపోవటం జరిగిపోయాయనే ప్రచారం ప్రజలలో ఉంది.ఆనాటి శాస్త్రవేత్తలు కనుగొన్న జలదారకు నేడు సత్తుపల్లి కేంద్రంగా వ్యాపార సామ్రాజ్యాన్ని నడుపుతున్న సర్వరాయ షుగర్స్ లిమిటెడ్ బాటిలింగ్ యూనిట్ కన్నమేసిందనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు ప్రజలు, రైతులు, రైత సంఘాల నాయకులు,మేదావులు.ఎండలు మండి పోతున్న తరుణం, తాగునీటికి డిమాండ్ పెరగటం.

ప్రజల అవసరాలకు మించి ఆసియాలో అతిపెద్ద నీటి జలదార సత్తుపల్లి లో ఉండటంతో కలిసొచ్చే కాలానికి నడిసొచ్చే కొడుకు పుట్టాడనుకున్నంత సంతోష పడి , నీటిని తోడాలంటే మాములు టెక్నాలజీ సరిపోదని నిర్ణయించుకున్న శ్రీ సర్వరాయ షుగర్స్ లిమిటెడ్ బాటిలింగ్ యూనిట్ కంపెనీ కిన్లే కంపెనీతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం నీటిని అందించాలనే అత్యుత్సాహంతో , ధనార్జనే ధ్యేయంగా జపాన్ మోటార్ల సాయంతో భారీగా నీటిని తోడేస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. రెండు మూడు తడులకే భూగర్భ జలం తగ్గిపోతున్న సమయంలో గత కొన్ని సంవత్సరాలుగా నిరంతరాయంగా పగలు, రాత్రి తేడాలేకుండా ,మూడు షిఫ్టులలో లక్షల లీటర్ల నీటిని ఎలా తోడగలుగుతుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వ్యవసాయ క్షేత్రాలలో రెండు, మూడు సార్లు పాయింట్లు పెట్టి బోర్లను వేసినా నీటి జాడ దొరకటం లేదని రైతులు వాపోతున్న తరుణంలో ఒక్క సర్వరాయలోనే సుమారు 4 నుండి 6 బోర్లు అతిపెద్ద జపాన్ మోటార్లతో ఎలా నీటిని నిరంతరాయంగా తోడగలుగుతున్నాయని ఆశ్చర్యపోతున్నారు ప్రజలు, మేధావులు. అంతేకాకుండా కంపెనీలో తయ్యారయ్యే ఒక్కో బాటిల్‌పై రూ.పైసలలో మున్సిపాలిటీకి టాక్స్ కట్టాల్సి ఉన్నా, సంవత్సరానికి రూ. 2 లక్షలు చెల్లించి,మున్సిపాలిటీకి భారీగానే టోపీ పెడుతుందంటున్నారు పలు పార్టీల నాయకులు. ఇదే విషయంపై మున్సిపల్ కమీషనర్ రవిని వివరణ కోరగా సర్వరాయ కంపెనీ నుండి రూ. 2లక్షలు సంవత్సారనికి మున్సిపాలిటీకి పన్నుల రూపంలో వస్తున్న మాట వాస్తవమేనన్నారు. ఒక్కో బాటిల్ పై ఎంత టాక్స్ వస్తుందని ప్రశ్నించగా, అలా ఉండదన్నారు. మరి కొంత సమాచారం కోరుతుండగానే ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఫోన్ కట్ చేశారు.

# ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థిపై కొనసాగుతున్న సస్పెన్స్

**మొదటి పేజీ తరువాయి**

ఇంతలో ఎవరు ఊహించని విధంగా మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి తనయుడు రామసహాయం రఘురాంరెడ్డి, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, ఓయూ నేత లోకేష్ యాదవ్ పేర్లు తెరపైకి వచ్చాయి. అయితే ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తన సతీమణి మల్లు నందిని కి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కి టిక్కెట్ కావాలని గట్టి ప్రయత్నం చేయడంతో అభ్యర్థి ఎంపిక అధిష్టానానికి కత్తిమీద సాముగా మారింది. దీంతో టిక్కెట్ ప్రకటన ఆలస్యమౌతుంది బెంగుళూరు కేంద్రంగా ఖమ్మం సీటు ఎంపిక ప్రక్రియ కొనసాగుతుంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే సమక్షంలో ఖమ్మం ఎంపీ అభ్యర్థి ఎంపిక ప్రక్రియ కొనసాగుతుంది. ఖమ్మం నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో పాటు మరికొంత మంది నాయకులు పాల్గొనగా సమావేశం హాట్ హాట్ గా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

మొత్తం 10మంది ఆశావాహుల పేర్లను పరిశీలించిన ఖర్గే, భట్టి, పొంగులేటి చివరికి ఐదు పేర్లకు తీసుకొచ్చారు. ప్రసాద్ రెడ్డి, రఘురాంరెడ్డి, మల్లు నందిని, మండవ వెంకటేశ్వరరావు, రాయల నాగేశ్వరరావు పేర్లను పరిశీలించారు. స్థానికతను అధారంగా చేసుకొని అభ్యర్థి నిఎంపిక చేసినట్లు తెలుస్తోంది .అందులో కమ్మ, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ప్రసాద్ రెడ్డి,రాయల నాగేశ్వరరావు వంకాయలపాటి రాజా రఘురాం రెడ్డి పేర్లను అగ్రనేతలు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ముందుకు పంపించినట్లు తెలుస్తోంది. రాహుల్ గాంధీ నిర్ణయం ఫైనల్ అని సమావేశంలో తీర్మానం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే ప్రసాద్ రెడ్డి కి కాకపోతే రఘురాం రెడ్డి కి ఇవ్వాలని పొంగులేటి శ్రీనివాసరెడ్డి పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. అయితే సోమవారం సాయింత్రం నాటికి ఎవరో ఒకరి పేరు ప్రకటన వచ్చే అవకాశం ఉందని ఢిల్లీ నుంచి సుమాచారం అందుతుంది.

# కారేపల్లి దేవాలయ సంత ఉద్యోగి సస్పెండ్





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఎప్రిల్ 22)) కారేపల్లి మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వరస్వామి సంత ఉద్యోగి పగడాల మోహన్ కృష్ణ సస్పెండ్‌కు గురైనారు.ఎండోమెంట్ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న కారేపల్లి సంతలో పశువులు,మేకలు,గొర్రెల క్రయవిక్రయాల సందర్భంగా ఇచ్చే రకం రశీదులలో అక్రమాలు జరుగుతున్నాయని కొందరు ఎండోమెంట్ డిప్యూటీ కమీషనర్ శ్రీకాంతరావుకు పిర్యాదు చేశారు.దీనిపై డీసీ ఆదివారం కారేపల్లి సంతకు వచ్చి విచారించారు.80 మేకలను తీసుకవెళ్తున్న బోలోరో వాహనంను ఆపీ తనిఖీ చేయగా వాటిలో 24 శాల్తీలకు మాత్రమే రకం రశీదులు ఉన్నాయి. మరో ఆటోలో 16 మేకలకు సంబంధించి నాల్గుంటికి మాత్రమే రశీదు ఉన్నాయి. దీనిపై విచారిస్తున్న సమయంలో డీసీపై కొందరు వాగ్వివాదం పెట్టుకోవటం జరిగింది.విధులకు ఆటంకం కల్గించారని, క్రయవిక్రయాలకు రశీదులు ఇవ్వాలేదని కారణాలతో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న పగడాల మోహన్ కృష్ణపై సస్పెన్షన్ వేటు వేశారు.

# పంట పొలాలను పరిశీలించిన డిఈయస్ అధికారులు



**పెనుబల్లి, సూర్య మేజర్ న్యూస్....**

వరి పంట కోత ప్రయోగం ద్వారా దిగు బడి అంచనా వేసి ప్రణా ళికను సిద్ధం చేయుట కోసం హైదరాబాద్ డైరెక్టరేట్ ఆఫ్ ఎకనమిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ అధికారుల బృందం సోమవారం పెనుబల్లి మండలం గౌరారం గ్రామంలో పర్యటించారు. శ్రీనివాస రెడ్డి అనే రైతు సాగు చేస్తున్న వరి పంట పొలాన్ని పరిశీలించి 5 మీటర్ల పొడవు, 5 మీటర్ల వెడల్పుతో వరి పంటను కోసి ప్రయోగం నిర్వహి ంచారు. ఈ ప్రయోగంలో 9.760 కిలోల పంట దిగుబడి వచ్చిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమములో అర్ధ గణాంక శాఖ అధికారులు రామభద్రం, ఉపగణాంక అధికారి కే. వెంకట్రావు, గణాంక అధికారి కె. వెంకటేశ్వర్లు , ఉపగణాంక అధికారి శ్రీకాంత్, మండల గణాంక అధికారి రఘు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# నేటి నుంచి పేరుపల్లి గ్రామంలో గురువమ్మ తల్లి జాతర

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లిఏప్రిల్ 22)మండలం పేరుపల్లి గ్రామంలో మంగళవారం 23వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ఆరు రోజులపాటు శ్రీ గురువమ్మ తల్లి జాతర మహొత్సవములు నిర్వహించనున్నట్లు గురువమ్మ తల్లి ఆలయకమిటీ తెలిపింది.23వ తేదీన అమ్మవారికి నిత్య పూజలు, పసుపు కుంకుమలు,24న జలబిందెలు,25న అమ్మవారికళ్యాణం, ఊరేగింపు, 26న పూలకప్పెర,27న గ్రామ ప్రభలు,28న బోనాల సమర్పణతో ఈ జాతర ముగుస్తుందని,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని శ్రీరామ తల్లి ఆలయ కమిటీ తెలియజేసింది.

# ఘనంగా అంకమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన





**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని మాటూరుపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన అంకమ్మ దేవాలయంలో “అంకమ్మ,పోతురాజు స్వాముల విగ్రహ ప్రతిష్ట మహొత్సవ వేడుకలు సోమవారం కన్నుల పండుగగా జరిగాయి. దాతల సహకారంతో నూతన ఆలయాన్ని నిర్మించారు. మూడు రో జులు కలశ హెూమాది పూజలు నిర్వ హించి విగ్రహా లు ప్రతిష్ఠించారు. ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. గడ్డంవారి కుటుంబీకులు గ్రామ ప్రజలు,బంధువులు వేలాదిగా పాల్గొని భక్తి శ్రద్దలతో పూజా కార్యక్రమాలు జరిపించి అమ్మవారిని దర్శించుకున్నాను. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని తీర్ధప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన గ్రామప్రజలకు, బంధువులకు ఆలయ కమిటీ చైర్మన్%ఽ% సెక్రటరి గడ్డం వెంకటేశ్వర్లు, గడ్డం రమేష్,కోశాధికారి గడ్డం పుల్లారావు గౌరవాద ్యక్షులు గడ్డం భద్రయ్య శ్రీనువాసు రవి సుబ్బారావు,రమేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

# సంకల్ప సభ కరపత్రాలు విడుదల

**-ప్రైవేట్ టీచర్ సంకల్ప సభను జయప్రదం చేయండి**



**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:-**

తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 28వ తారీకు ఆదివారం జరిగే సంకల్ప సభను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు అన్నారు. సోమవారం ముదిగొండ మండలం కమలాపురం సాయి మెరిట్ స్కూల్ టీచర్స్ తో కలిసి సంకల్ప సభ కరపత్రాలను విడుదల చేశారు.అట్టి సమావేశంలో జిల్లా అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ, ఖమ్మం పట్టణంలో ఎస్.ఆర్ కన్వెన్షన్ హాల్లో సంకల్ప సభ నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రైవేట్ టీచర్స్ కు ఉద్యోగ ఆరోగ్య భద్రత ,ప్రమాద బీమా కింద ఐదు లక్షలు ,ఇల్లు ఇళ్ల స్థలాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ టీచర్లకు మంజూరు చేయాలని మరియు ప్రైవేట్ టీచర్స్ భవనం ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.సంకల్ప సభ ను విజయవంతం చేయడానికి జిల్లాలో మండలంలో ఉన్న ప్రతి ప్రైవేటు టీచర్స్ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి మెరిట్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సూరంపల్లి వెంకటేశ్వర్లు ముదిగొండ మండల అధ్యక్షుడు భూక్య నాగ బిక్షం శ్రీనివాస్ రావు సుధాకర్ మరియు టీచర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ప్రైవేట్ టీచర్స్ సంకల్ప సభకు ముఖ్య అతిథులుగా జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరావు మరియు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరవుతున్నారని ఈ సందర్భంగా అన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో యువతకు ఉచిత శిక్షణ




**సత్తుపల్లి, సూర్య టౌన్ న్యూస్**

సింగరేణి కుటుంబాల, మాజీ సింగరేణి ఉద్యోగుల మరియు సింగరేణి ప్రాజెక్ట్ ప్రభావిత పునరావాస, పరిసర గ్రామాల నిరుద్యోగ యువతకు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ కోర్సులపై నిర్వహించే ఉచిత శిక్షణా కోర్సులకు ధరఖాస్తు చేసుకొనవలసినదిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెలేం రాజు పత్రికా ప్రకటనలో భాగముగా తెలియజేశారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యం లో ప్రభుత్వ రీజినల్ డైరెక్టర్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్షిప్ సహకారంతో మొత్తం 38 వృత్తి కోర్సులలో శిక్షణ ఇవ్వబడుననీ, ఒక్క కాస్మోటాలజీ కోర్సుకు మినహా మిగిలిన ఇతర కోర్సులకు డిగ్రీ, డిప్లమా, ఐటిఐ, 10వ తరగతి పాస్ అయి ఉండాలని ఒక్కొక్క బ్యాచ్ కు 20 మందికి శిక్షణ ఇవ్వబడుతుందని, ఆసక్తి కలిగిన పరిసర గ్రామాలకు చెందిన 18 నుండి 42 వయసున్న యువతి యువకులు తమ దరఖాస్తులను ఆన్లైన్ వెబ్ సైట్ఎస్ సి సి ఎల్ ద్వారా 30 వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని తెలియజేశారు. సత్తుపల్లి పరిసరప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు కోరారు.

# నాన్ మైనారిటీ విద్యార్థులకు 24న లక్కీడ్రా

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ మైనారిటీ గురుకుల స్కూల్, జూనియర్ కళాశాల సత్తుపల్లి బాలుర-1 గుడిపాడు రోడ్డు సత్తుపల్లి నందు 2024-2025 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న నాన్ మైనారిటీ విద్యార్థులకు ఈ నెల 24, ఉదయం 11 గంటలకు లక్కీ డ్రా నిర్వహిచబడునని, ఈ లక్కీ డిప్ లో రిజర్వేషన్ నియమావళి ప్రకారం %దీజ-10 ,ాజ-5 ,ాు-3 ,ాజ%-2 సీట్లకు లక్కీ డ్రా నిర్వహించబడుతోందని,దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ తల్లిదండ్రులను తీసుకొని నిర్ణిత సమయం లోపు కలశాలకు చేరుకోవాలని కలశాల ప్రిన్సిపాల్ కె.వెంకటరామయ్య సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు



## బిజెపిని గెలిపిస్తే ఖమ్మం జిల్లాలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా

**– ఖమ్మం బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోదరావు**





**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
పేదల సంక్షేమం కోసం ప్రధాని మోదీ చిత్తశుద్ధితో పని చేస్తున్నారని బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోదరావు తెలిపారు. బోనకల్‌లో సోమవారం రాత్రి నిర్వహించిన రోడ్ షోకు అశేష జనాల నుంచి అపూర్వ స్పందన లబించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరోసారి మోదీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. తనను గెలిపిస్తే జిల్లాలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని హామి ఇచ్చారు. విద్య, వైద్యంతో పాటు యువతకు ఉపాధి కల్పించే పరిశ్రమలను జిల్లాకు తీసుకుషి చేస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల వలన ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. తమ పార్టీకి, కాంగ్రెస్ నడుమే ప్రదానంగా పోటీ నెలకొందని, బీఆర్ఎస్‌అడ్రస్ లేదని విమర్శించారు. బోనకల్ మండలానికి డిగ్రీ కళాశాల, రైల్వే అండర్ పాస్ నిర్మాణాల కోసం ప్రయత్నిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, రాష్ట్ర, జిల్లా నాయకులు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, దొంతు, జ్వాల, బోళ్ల బిక్షపతి, ఏలూరి నాగేశ్వరావు, గుగులోతు నాగేశ్వరావు, వీరపనేనిఅప్పారావు, గంగుల నాగయ్య, యార్లగడ్డ రాఘవ, దొంతు రాధాకృష్ణ, %ు% పాల్గొన్నారు.

## గాలి దుమారం వర్ష భీభత్సంతో నిరాశ్రులైన పేద బాదితులు..

**–పిడుగుపాటుకు దుక్కిటావు మృతి..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లిఎప్రిల్ 22)మండలంలో ఆదివారం సాయంత్రం గాలి దుమారం భీభత్సాన్ని,సృష్టించింది. విపరీతమైనగాలితో పేదల ఇండ్ల పైన కప్పులు లేచి ఇంట్లో ఉన్న నిత్యావసర వస్తువులు వర్షార్పణం అయ్యాయి. దీంతో వారు ఇతర ఇండ్లలలో తలదాచుకోవల్సిన వచ్చింది. సింగరేణికి చెందిన గుంజ సతీష్ రాణి దంపతులు బార్భర్,టైలరింగ్ వృత్తితో జీవనం సాగిస్తు న్నారు. గాలిదుమారానికి వారి రేకుల ఇల్లు పైకప్పు లేచి పోయి ఇంట్లో సామాన్లు వర్షానికి తడిసి పడ్కెపోయాయి. కారేపల్లి లోని బట్టు చంద్రకళ ఇంటి రేకుల లేచి పోయాయి. ఒంటరి మహిళ అయిన చంద్రకళ ఇల్లు రేకులు గాలికి పోవటంతో ఇంట్లో ఉన్న సామాన్లు తసిపోయాయి.









**పిడుగుపాటుకు దుక్కిటావు మృతి**

పిడుగుపాటు దుక్కిటావు మృతి చెందిన ఘటన సింగరేణి మండలంలోని బక్కలతండాలో జరి గింది. ఆదివారం సాయంత్రం ఉరుములు, మెరు పులతో కూడిన వర్షం రావటంతో చేనులో మేస్తున్న దుక్కిటావు పై పిడుగు పడిరది. దీంతో బక్కలతండాకు చెందిన అజ్మీర బుచ్చా కు చెందిన అవు అక్కడికక్కడే మృతి చెందింది.

**బాధితులను కుటుంబాలను ఆదుకోవాలి – సీపీఎం**

గాలిదూమారం, వర్షభీభత్సానికి గురైన ఇండ్లు కోల్పయిన, పశువులు మృతువాత పడ్డ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వల్లభినేని మురళి లు డిమాండ్ చేశారు. ఇండ్లు కోల్పోయిన వారికి డబల్ ఇండ్లు ఇవటంతో పరిహారం ఇవ్వాలన్నారు. దుక్కిటావు మృతి చెందిన రైతుకు పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.

## ఏన్కూరులో బీజేపీ రోడ్ షో కు అపూర్వ స్పందన









**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలోని వైరా అసెంబ్లీ సెగ్మెంట్ ఏన్కూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సోమవారం నాడు నిర్వహించిన ప్రచార రోడ్ షోకు అపూర్వ స్పందన లభించింది. అడుగడుగునా నేతలు, కార్యకర్తల నినాదాలతో బీజేపీ పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కాన్వాయికి స్వాగతం పలికారు. మండే ఎండను లెక్క చేయకుండా బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ , అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో అసెంబ్లీ ఇన్చార్జ్ రుక్మారావు పర్యవేక్షణలో వందలాది కార్యకర్తల ఈ రోడ్ షో లో పాల్గొన్నారు. ఏన్కూర్ సెంటర్లో కార్యకర్తలను ఉద్దేశించి తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ– దేశంలో రాబోయే తరాలు సురక్షితంగా ఉండాలంటే, యువతకు ఉద్యోగాలు దొరకాలంటే, చదువు–వైద్యం సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండాలంటే కేంద్రంలో మరోసారి నరేంద్ర మోడీ పరిపాలన రావాలని అన్నారు. ఖమ్మం జిల్లా అభివృద్ధి జరగాలంటే ఇప్పటివరకు అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చిన ప్రజలు వచ్చే మే 13 వ తారీకున జరిగే ఎన్నికలలో తనకు ఒక అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. తనను గెలిపిస్తే ఖమ్మం అభివృద్ధి చేసి చూపిస్తానని, తనకు ఓటేస్తే మోడీకి ఓటేసినట్లేనని, తాను గెలిస్తే మోడీ గెలిచినట్లేనని తెలిపారు. ఈ కార్యక్రమంలోజిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, రాష్ట్ర సీనియర్ నాయకులు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు నల్లబోతుల రమేష్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొవ్వూరు నాగేశ్వర రావు, గిరిజన మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి దొడ్డ అరుణ, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి నరుకుల వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి నున్న మిశ్రా, నబీ మరియు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ఖమ్మం పార్లమెంటుకు నాలుగోరోజు 11 నామినేషన్లు













**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గంలో నాల్గో రోజు సోమవారం నాడు (11) నామినేషన్లు స్వీకరించినట్లు ఖమ్మం రిటర్నింగ్ అధికారి వి.పి. గౌతమ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 17– ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో స్వతంత్ర అభ్యర్థిగా దండా లింగయ్య 3 సెట్లు, తేజావత్ జోగు రాము స్వతంత్ర అభ్యర్థిగా 2 సెట్లు, అంతోని సురేష్ బహుజన లెఫ్ట్ పార్టీ అభ్యర్థిగా ఒక సెట్, ఎదురుగట్ల చిట్టిమల్లు స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్, ఉళ్లేంగుల యాదయ్య ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి ఒక సెట్, స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్, మద్దిశెట్టి ఎర్రప్ప స్వత ంత్ర అభ్యర్థిగా ఒక సెట్, మద్దినేని అనిల్ కుమార్ స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు దాఖలు చేశారని ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కొణిజర్ల మండల కేంద్రంలో బీజేపీ రోడ్ షో కు అపూర్వ స్పందన







**,కొణిజర్ల/ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలోని వైరా అసెంబ్లీ సెగ్మెంట్ కొణిజర్ల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సోమవారం సాయంత్రం నాడు నిర్వహించిన ప్రచార రోడ్ షోకు అపూర్వ స్పందన లభించింది. అడుగడుగునా నేతలు, కార్యకర్తల నినాదాలతో బీజేపీ పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కాన్వాయికి స్వాగతం పలికారు. మండే ఎండను లెక్క చేయకుండా బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ , అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో అసెంబ్లీ ఇన్చార్జ్ రుక్మారావు పర్యవేక్షణలో వందలాది కార్యకర్తల ఈ రోడ్ షో లో పాల్గొన్నారు. కొణిజర్ల సెంటర్లో కార్యకర్తలను ఉద్దేశించి తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ– దేశంలో రాబోయే తరాలు సురక్షితంగా ఉండాలంటే, యువతకు ఉద్యోగాలు దొరకాలంటే, చదువు–వైద్యం సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండాలంటే కేంద్రంలో మరోసారి నరేంద్ర మోడీ పరిపాలన రావాలని అన్నారు. ఖమ్మం జిల్లా అభివృద్ధి జరగాలంటే ఇప్పటివరకు అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చిన ప్రజలు వచ్చే మే 13 వ తారీకున జరిగే ఎన్నికలలో తనకు ఒక అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. తనను గెలిపిస్తే ఖమ్మం అభివృద్ధి చేసి చూపిని ్తానని, తనకు ఓటేస్తే మోడీ జీకి ఓటేసినట్లేనని, తాను గెలిస్తే మోడీ గెలిచి నట్లేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, రాష్ట్ర సీనియర్ నాయకులు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు తుప్పటి మల్లిఖార్జున్,జిల్లా కార్యదర్శి బండారు నరేష్, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, యువ మోర్చ మండల అధ్యక్షులు సోమ దరియా సింగ్, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన వర్ష నష్ట నివారణ చర్యలు చేపట్టాలి

**-కొత్తగూడెం శాసనసభ్యులు కోనంనేని సాంబశివరావు**

**-జిల్లా కలెక్టర్, విద్యుత్ శాఖ అధికారులతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే**



కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్) – జిల్లా వ్యాప్తంగా సోమవారం కురిసిన వడగండ్ల వాన, భారీ ఈదురుగాలులతో తీవ్రంగా నష్టం వాటిల్లిందని, తక్షణమే అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి యుద్ధ ప్రాతిపదికన నష్ట నివారణ చర్యలు చేపట్టాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. ఈ మేరకు సోమవారము జిల్లా కలెక్టరుకు, విద్యుత్ శాఖ జిల్లా అధికారులకు ఫోన్ చేసి తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ భారీగా కురిసిన వడగండ్ల వాన, ఈదురుగాలతో పేదల ఇండ్లు, గుడిసెలు నేలమట్టం అయ్యాయని, విద్యుత్ స్తంభాలు నేలకొరిగి అనేక గ్రామాలు, పట్టణాల్లోని బస్తీలు అంధకారంలోకి నెట్టు వేయబడ్డాయని, తక్షణమే విద్యుత్ పునరుద్ధ పునరుద్ధరణ పనులు చేపట్టాలని కోరారు. ఇల్లు కోల్పోయిన పేదలకు తక్షణపరిహారం అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పూర్తిగా ఇల్లు కోల్పోయిన వారికి ప్రభుత్వ గృహ పథకం మంజూరు చేయించాలని కోరారు. మామిడి, మిర్చి ఇతర పంటలు పూర్తిగా దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులతో సర్వే చేపట్టి నష్టాన్ని అంచనా వేయడం ద్వారా ప్రభుత్వ నుంచి పరిహారం అందేలా చర్య తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులను కూనంనేని కోరారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల పథకం

**పాఠశాలల్లో మరమ్మతు పనులు పూర్తి చేయాలి**
**-జిల్ల కలెక్టర్ ప్రియాంక అలా**





**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)**
వేసవి సెలవులు ముగిసేలోగా జిల్లాలోని అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా ఎన్నికైన అన్ని పాఠశాలల్లో మరమ్మతు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. కొత్తగా ఏర్పడిన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు పనులు చేయించే విధానంపై సోమవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశమందిరం లో డి ఆర్ డి ఓ విద్యచందన తో కలిసి నీటిపారుదల, పంచాయతీరాజ్, అర్అండ్‌బీ, మున్సిపల్, పీఎస్ఈడబ్ల్యూఐడీసీ, ఈఈలతో వీడియోకాన్ఫిరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 643 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మంజూరు అయిన పనులు అన్నిటినీ రేపటికల్లా ప్రారంభించి,మే నెలాఖరుకల్లా పూర్తి చేయడానికి సంబంధించిన ప్రణాళికలను అన్ని శాఖల సమన్వయంతో సమర్పించాలని ఆదేశించారు. కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలలో తాగునీరు, తరగతి గదుల్లో చిన్నచిన్న మరమ్మతులు, టాయిలెట్లు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తదితర సమస్యలను గుర్తించి పనులు పూర్తి చేయాలని సూచించారు. ప్రతి పని ఎప్పుడు మొదలు పెడతారు ఎప్పటికీ పూర్తి అవుతుందో ఖచ్చితమైన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మే 31 లోగా మంజూరు అయిన ప్రతి పనిపూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పాఠశాలలో ఎలక్ట్రికల్, త్రాగునీరు, టాయిలెట్ మొదలగు పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి పని మొదలుపెట్టేముందు పూర్తి అయిన తర్వాత ఫొటోస్ ఆప్ లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాతీయ బ్యాంకులలో కమిటీల ఖాతాలు తెరిపించాలని అన్నారు. ప్రతిరోజు పనుల పురోగతిపై నివేదికలు అందజేయాలన్నారు.

**-వేసవి నీటి ఎద్దడి సమస్య రాకుండా ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి**

ప్రతి గ్రామ పంచాయతీలో 200 మందికి తగ్గకుండా ఉపాధి హామీ పనులు చేపట్టాలని, ప్రతి గ్రామంలో త్రాగునీటి సరఫరాను ప్రతిరోజు పరిశీలించాలని త్రాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ఏదైనా సమస్య తలెత్తిన యెడల సత్వరమే చర్యలు చేపట్టి తాగునీటికి ఇటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఇంటికి నీటి సరఫరా జరగాలని ఎం పి ఓ లను, పంచాయతీ సెక్రెటరీ లను సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో అధిక ఉష్ణోగ్రతల దృశ్య రానున్న రోజుల్లో అత్యవసరమైతే తప్ప సెలవులపై వెళ్లరాదని అధికారులను ఆదేశించారు. రానున్న రోజుల్లో గాలి దుమ్ములు వచ్చే అవకాశం ఉన్నందున మున్సిపల్ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకొని రోడ్ లు శుభ్రంగా వుండు విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, విద్య శాఖ అధికారి వెంకటేశ్వరచారి, ఆర్ అండ్ బి డి ఈ నాగేశ్వరరావు, మున్సిపల్ డి ఈ రవికుమార్, ట్రైబల్ వెల్ఫేర్ డి ఈ, మెప్మా పి డి రాజేష్, డి పి ఎం సిర్ప్ నాగజ్యోతి, రంగారావు, అన్ని మండలాల ఎంపీడీఓ లు, ఎం ఈ ఓ లు,డీఈలు, ఏ ఈ లు, ఏ పి ఎం లు, వి ఓ అధ్యక్షురాలు , మండల సమాఖ్య ప్రెసిడెంట్లు,తదితరులు పాల్గొన్నారు.

## చంపుతానంటూ బెదిరించిన బద్రు నాయక్ పై పోలీసులు చర్యలు తీసుకోవాలి.

**– జామాయిల్ తోట తప్పుడు కేసుల పై విచారణ జరిపించాలి.**



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) – పాల్వంచ మండల పరిధిలోని బసవతారక కాలనీకి చెందిన వీరు నాయక్ తనపై సోదరుడైన బద్రు నాయక్ ఇటీవల మండల రూరల్ స్టేషన్లో తన సొంత జామాయిల్ తోటను తాను నరికిన విషయంలో తమ్ముడు బద్రు నాయక్ తనపై ఫిర్యాదు చేయటం పై పోలీసులు విచారించి చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్ ,బానోత్ వీరు నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం నాడు పాల్వంచ ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో వీరు నాయక్ కోరారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తన తమ్ముడు బద్రు నాయక్ తాను ఉమ్మడిగా 150 ఎకరాల భూమి హైదరాబాదులో 10 ఇళ్ల స్థలాలు ఆరు ఇల్లు సంపాదించామని అన్నారు. వీటి విలువ దాదాపుగా రూ 100 కోట్ల వరకు ఉంటుందని అందులో సోదరుడు బద్రి నాయక్ సంబంధించి రూ 50 కోట్ల విలువైన ఆస్తి ఉంటుందని ఉమ్మడిగా రూ 50 కోట్ల ఆస్తి ఉన్నందున దానిని పంచుకునేందుకు రావాలని ఎన్నోసార్లు పిలిచిన రాకుండా తనపై ద్వేషంతో బద్రు నాయక్ భార్య బంధువులతో తన పైకి ఉసిగొల్పి తనను చంపేందుకు ప్రయత్నించాడని అన్నారు. ఈ విషయంలో రూరల్ పోలీస్ స్టేషన్లో గతంలో మూడు 1.22 నాడు ఫిర్యాదు చేశానని అయినా నేటి వరకు ఎటువంటి పురోగతి కేసులో లేదని అన్నారు. కాగా ఇటీవల ఐదారు రోజుల క్రితం తన సొంత పొలంలో ఉన్న జామ్ ఆయిల్ చెట్లను నరికి వేయడం జరిగిందని గత ఆరు సంవత్సరాల నుంచి తానే జామ్ ఆయిల్ వేస్తూ నరుకుతూ వచ్చానని కానీ ఆ విషయంపై బద్రు నాయక్ తనపై రూరల్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని అన్నారు. పోలీసులు గతంలో చేసిన కేసును విచారించకుండానే మళ్లీ తనపై ఆరోపణ చేసిన విషయంలో విచారించేందుకు రమ్మని పిలవడం అన్యాయమని తెలిపారు. తన కుమారులైన రమేష్ నాయక్ సురేష్ నాయకులపై తన సోదరుడు భద్రునాయక్, కుమారుడు భార్గవ్ నాయక్ లు ఆరోపణలు చేయటం అన్యాయమని అన్నారు. ఇప్పటికైనా తమ గ్రామ పెద్దల సమక్షంలో తమ ఆస్తి పంపకాలు జరిపేందుకు పోలీసు వారు సహకరించాలని కోరుతున్నానని అన్నారు. విలేకరుల సమావేశంలో వీరు నాయక్ కుమారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి.

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) మండలాపరిధిలొని సోము లగుడెం గ్రామంలో గల ధాన్యము కొనుగోలు కేంద్రంను జిల్లా వ్యవసాయ అధికారి బి.బాబురావు సోమవరం సందర్శించారు. తేమశాతము 17% లోపు ఉండాలి.తాలు పొల్లు లేకుండా పాడీక్లీనార్ వేసి శుభ్ర పరుచుకొవాలని రైతులకు సుచించారు.పట్టాదారు పాస్ బుక్ లేని రైతులు 50 క్వింటాలోపు ఎ.ఇ.ఒ సర్టిపికెట్. 50క్వింటాల పైన అయితే ఏ.ఒ సర్టిఫికెట్ తప్పని సరిగా తీసుకోవాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ అధికారి డి.రమేష్ , రవికుమార్,ఎ.ఒ పి.ఎస్. శంకర్, సి.ఇ.ఒ లక్ష్మినారాయణ, ఎ.ఇ.ఒ సత్యం,తదితరులు పాల్గొన్నారు.



# మార్గదర్శిని ఇంగ్లీష్ మీడియం స్కూల్ భూమి పూజలో పాల్గొన్న కోరం, దమ్మాలపాటి.



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్).**
మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డు లోఉన్నప్రముఖ మార్గదర్శిని ఇంగ్లీష్ మీడియం స్కూల్ నూతన బిల్డింగ్ భూమి పూజలో ఇల్లందు స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య ఇల్లందు మునిసిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఇల్లందులో ప్రముఖ పాఠశాలగా పేరుగాంచిన మార్గదర్శిని ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులకు పర్మినెంట్గా నూతన బిల్డింగ్ అందించేందుకు విద్యార్థులకు అన్ని విధాలుగా సదుపాయాలు అందించేందుకు నూతన బిల్డింగు కట్టాలని యాజమాన్యం శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే సోమవారం భూమి పూజ కార్యక్రమంలో యాజమాన్యం ఆహ్వాన మేరకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావులు పాల్గొని స్కూల్ యాజమాన్యానికి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్,ప్రిన్సిపల్ ఆర్వాపల్లి రాధాకృష్ణ భూమి పూజ కార్యక్రమంలో నవధాన్యాలు వేసి కొబ్బరికాయ కొట్టి తొలి ఇటుకను పేర్చారు. ఈ కార్యక్రమంలో మారదర్శిని గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ యాదగిరి రాంబాబు, విశ్వశాంతి స్కూల్ ప్రిన్సిపల్ ప్రసాద్ వై.కృష్ణార్జున, కొంగర అశోక్ , కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు మడుగు సాంబమూర్తి, బంకు శీను, సదానందం,స్కూల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రం మార్పు



**–తహసిల్దార్ ముజాహిద్**

బూర్గంపాడు, సూర్య మేజర్ న్యూస్) – మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ లో ఎంపీపీఎస్ లో పోలింగ్ స్టేషన్ (237) 852 ఓటర్లు వేపలగడ్డకు చెందిన వారు ఉండటంతో 2 కిలోమీటర్ల దూరంలో ఈ పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయాల్సి వస్తుందని, సులభంగా ఓటుహక్కును వినియోగించుకునేందుకు ఆ పోలింగ్ కేంద్రాన్ని వేపలగడ్డలోని ప్రైమరీ స్కూల్ కు మార్చడం జరిగిందని తహశీల్దార్ ముజాహిద్ సోమవారం తెలిపారు. పోలింగ్ కేంద్రం మార్పుకు సంబంధించి ఎన్నికల జిల్లా అధికారి ప్రపోజల్ ను ఆమోదించడంతో వేపలగడ్డలో ఉన్న ఓటర్లు తమ ఓటును వేపలగడ్డలో వినియోగించుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా 227 (ప్రభుత్వ జూనియర్ కళాశాల) పోలింగ్ కేంద్రం పేరు తప్పుగా ఎంపీపీఎస్ బూర్గంపాడు నమోదైందని, ఆ పేరును ప్రభుత్వ జూనియర్ కళాశాల, బూర్గంపాడు గా గా మార్చడం జరిగిందని తహశీల్దార్ తెలిపారు.

## పాఠశాల విద్యార్థులకు పాదరక్షలు పంపిణీ



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)**

ఐటీసీ అనుబంధ సంస్థ రోటరీక్లబ్ ఆఫ్ ఇనభద్ర ఆధ్వర్యంలో 3150 డిస్ట్రిక్ట్ గవర్నర్ బూసిరెడ్డి శంకర్రెడ్డి సారపాకలోని గాంధీనగర్ లో ఉన్న శ్రీసత్యసాయి మోడల్ స్కూల్ ను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా బూసిరెడ్డి శంకర్ రెడ్డికి క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జయంత్ కుమార్ దాస్ గోవిందరావులు పుష్పగుచ్ఛంతో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల పిల్లలకు రోటరీ గవర్నర్ చేతులమీదుగా పాద రక్షలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బూసిరెడ్డి శంకర్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో క్లబ్ తరపున మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, విద్యార్థులు మంచిగా చదువుకుని అనుకున్న లక్ష్యాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ బాధ్యులు, పాఠశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లల్లో క్షయా వ్యాధి పై అవగాహనా సదస్సు



మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్) – మణుగూరు మండల పరిధిలోప్రాథమిక ఆరోగ్య కేంద్రం గల అన్ని ఆరోగ్య ఉపకేంద్రాలలో, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ల లో పిల్లల్లో క్షయా వ్యాధి పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ అసిస్టెంట్ రాంప్రసాద్ మాట్లాడుతూ రెండు వారాలకు మించి నయం కానీ దగ్గు, రెండు వారాల వరకు జ్వరం, చెమటలు పట్టడం, బరువు పెరగక పోవడం, బరువు తగ్గడం, ఆలసట, నీరసం ఉండటం, ఇంట్లో ఎవరైనా క్షయా వ్యాధి గ్రస్తులు ఉండటం, ఇవన్నీ ఉండటం వలన, పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తీ తక్కువగా ఉండటం వలన పిల్లల్లో ఈ క్షయా వ్యాధి త్వరగా వస్తుంది. పిల్లలకు విధిగా వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించడం, పౌష్టికహారం ఇప్పించడం, రోగికి దూరంగా ఉంచాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం,ఎం ఎల్ హెచ్ పీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అకాల వర్షం వల్ల భారీగా నష్టపోయిన ఇటుక బట్టీల యజమాన్యం

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) మండల పరిధిలో గొందిగూడెం, బిజీ కొత్తూరు, పలు ప్రాంతాలలో ఆదివారం సాయంత్రం అకాల వర్షంతో పాటు గాలి దుమారం వేయడం వలన ఈ ప్రాంతంలో ఇటుకలు బట్టీలలో కాల్పుకు సిద్ధంగా ఉన్న పచ్చి ఇటుక లక్షలలో తడిచిపోవడంతో ఇటుకలు పూర్తిగా నీటి పాలు కావడంతో పెట్టిన పెట్టుబడులు వచ్చే పరిస్థితి లేదని, ఒక్కొక్కరికి లక్షల్లో నష్టం ఏర్పడిందని. ఇటుకల తయారీకి కావాల్సిన కలప,బొగ్గు, వరి పొట్టు అధిక రేట్లు కలిగి ఉండటం, అంతేకాకుండా దినసరి కూలి రేట్లు పెరిగిపోవడం, ఎగుమతి తగ్గడం అనేక సమస్యలతో యాజమాన్యంతో సత మతం అవుతుంటే, కనీసం పెట్టిన పెట్టుబడులైన చేతికి దక్కుతాయని ఎదురు చూసే సమయంలో హఠాత్తుగా ప్రకృతి వైపరీత్యాల వల్ల ఊహించని విధంగా నష్టం ఏర్పడిందని వారు తెలియజేశారు.



## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ 54వ ఆవిర్భావ దినోత్సవం

**-జెండాను ఆవిష్కరించిన ఆదిలక్ష్మి.**



అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్) సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం మండల కేంద్రం అశ్వాపురం అమరుడు కామ్రేడ్ బత్తుల వెంకటేశ్వరరావు స్తూపం వద్ద పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించుకున్నారు, ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పిఓడబ్ల్యు నాయకురాలు పెద గోని ఆదిలక్ష్మి పార్టీ జెండా ఆవిష్కరించారు అనంతరం ఆమె మాట్లాడారు పోరాడేవానిదే ఎర్రజెండా అని నినదించారు, లెనిన్ 154వ జయంతిని పురస్కరించుకుని ఆయన్ని స్మరించుకున్నారు, ఆయనకు నివాళిగా రెండు నిమిషాలు మౌనం పాటించారు, అమరుల త్యాగాలను స్మరించుకుంటూ అరుణోదయ కళాకారులు విప్లవ గీతాలను ఆలపించారు, ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పెద్ద గొని ఆదిలక్ష్మి, జక్కం కొండలరావు, కనతాల ధనలక్ష్మి, కోడెం రాధా, మిదిదొడ్ల నాగేశ్వరరావు ,సాదనపల్లి రవి, సంతోష్ మిడిదొడ్ల, భద్రయ్య, కడారి చుక్కమ్మ ,పెనుగొండ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని విజయవంతం చేయండి

**-ఎమ్మెల్యే పాయం.**



మణుగూరు సూర్య (మేజర్ న్యూస్) పట్టణ కేంద్రంలో మంగళవారం సాయంత్రం మూడు గంటలకు కిన్నెర కళ్యాణ మండపంలో పార్లమెంట్ ఎన్నికల ఉద్దేశించి పినపాక నియోజకవర్గం స్థాయి జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసినట్లు స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మహబూబాద్ పార్లమెంటరీ ఇంచార్జ్ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోదేం వీరయ్య, పార్లమెంట్ అభ్యర్థి పొరిక బలరాం నాయక్ హాజరుకానున్నరని తెలిపారు. కావునా ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఘనంగా లెనిన్ జయంతి వేడుకలు



బూర్గంపాడు, సూర్య( మేజర్ న్యూస్) – రాజకీయ సిద్ధాంతకర్త, రష్యా బోల్షివిక్ పార్టీ వ్యవస్థాపకులు లెనిన్ 154వ జయంతి వేడుకలను సారపాకలో సీపీఎం మండల కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను కొనియాడారు. భారతదేశంలో కార్మిక హక్కులను కాలరాస్తూ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ రాజ్యాంగాన్ని, లౌకికవాదాన్ని రద్దుచేసి మనువాద సంస్కృతిని ప్రవేశపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, దీనిని ప్రజలు, రాజకీయ పార్టీలు వ్యతిరేకించాలని, రాబోయే ఎన్నికల్లో మతోన్మాదులను మట్టి కరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బయ్యా రాము, బర్ల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్ లో విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్ )–మండలావరిధిలోని సారపాకలోని బ్రిలియంట్ విద్యాలయంలో ఇంగ్లీష్ మీడియం ఎస్ఏ–2 పరీక్షల ముగింపు సందర్భంగా విద్యార్థులకు సోమవారం విద్యాసంస్థల చైర్మన్ బీఎన్ఆర్ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అనంతరం బహుమతులు పంపిణీ చేశారు. సైనిక్, నవోదయ, ఒలంపియాడ్, చెకుముఖి, ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ ఇలా అనేక పరీక్షలను బ్రిలియంట్ యాజమాన్యం విద్యార్థులకు నిర్వహించి ఎన్నో విజయాలు సాధించిందని బీఎన్ఆర్ గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థలు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విప్లవ పోరాటమే మార్గం

### ఘనంగా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆవిర్భావ దినోత్సవం



టేకులపల్లి, సూర్య ( మేజర్ న్యూస్) – సమ సమాజ స్థాపనకు విప్లవ పోరాట బాటలో ముందుకు సాగడమే సరైన పరిష్కారమని సీపీఐ(ఎంఎల్) న్యూడెమో క్రసీ, భారత రైతు కూలి సంఘం జిల్లా నాయకులు భూక్య హరిజ పిలుపునిచ్చారు. రష్యా విప్లవ సారథి లెనిన్ జయంతి కార్యక్రమం, సీపీఐ(ఎంఎల్) పార్టీ ఆవిర్భావ దినోత్సవం సోమవారం పార్టీ బద్దు తండ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. భారత దేశంలో దోపిడి వ్యవస్థ నిర్మూలనకోసం 1969లో ఏప్రిల్ 22న లెనిన్ జయంతి సందర్భం గా "భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు–లెనినిస్టు)పార్టీ ఆవిర్భవించిందని ఆయన తెలి పారు. దేశంలో భూమి సమస్య ప్రధానంగా కూడు, గూడు, దోపిడీ లేని సమాజం సాధన కోసం నూతన ప్రజాస్వామిక విప్లవమే లక్ష్యంగా సిపిఐ(ఎం–ఎల్)ఆవిర్భ వించిందని అన్నారు. ఈ లక్ష్యసాధన కోసం ఈ 54 సంవత్సరాల లో సిపి రూపొందించిన ప్రతిఘట న సిద్ధాంతాన్ని ముందుకుతీసుకెళ్లేందుకు ప్రయాణం చేసిన చంద్ర పుల్లారెడ్డి,దేవులపల్లి వెంకటేశ్వర రావు,పొట్ల రామనరసయ్య నుండి ఎల్లన్న,లింగన్న,పాషన్న దాకా ఎందరో వీరపుత్రులు తమ విలువైన ప్రాణాలను త్యాగం చేశారని కార్మికవర్గ జెండాను తమ రక్తంతో మరింత ఎరుపెక్కించారని ఆయన తెలిపారు. అమరుల ఆశయాలను ముందు కు తీసుకెళ్లి దేశంలో పీడితుల ప్రజారాజ్యం సాధించేందుకు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామ,లక్ష్మన్, బాలు తదితరులు

# సిపిఐ ఎంఎల్ ఆవిర్భావం భారత చరిత్రలో ఓ మైలురాయి

### ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య.






ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్). –సిపిఎంఎల్ ఆవిర్భావం భారత చరిత్రలో ఓ మైలురాయి అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ,చంద్ర అరుణ, నాయిని రాజు లు అన్నారు. లెనిన్ జయంతి సందర్భంగా ఆ పార్టీ ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలోసోమవారం జరిగిన సభలో వారు మాట్లాడారు. మార్క్సిజం, లేని నిజం పిడివాదం కాదని మారిన రాజకీయ పరిస్థితులను అర్థం చేసుకొని విప్లవోద్యమ నిర్మాణానికి ఉపయోగపడే సిద్ధాంతమన్నారు. ఆ సిద్ధాంతాన్ని సరిగ్గా అర్థం చేసుకొని భారత భారత విప్లవోద్యమాన్ని నిర్మించాల్సిన విప్లవకారులు రివిజన్ నిజానికి వ్యతిరేకంగా పోరాడుతున్న క్రమంలో అతివాదం వైపు కొట్టుకుపోయారని భారత విప్లవోద్యమానికి రివిజినిజం ఎంత నష్టాన్ని చేసిందో అతివాదం కూడా అంతే నష్టాన్ని చేసింద న్నారు. భౌతిక పరిస్థితులకు మార్క్సిజాన్ని అన్వయించుకొని ప్రజాపంతా వెలుగులో విప్లవ నిర్మాణానికి పూనుకోవాల్సిన కర్తవ్యాన్ని చేపట్టడమే నేడు విప్లవకారుల ముందున్న కర్తవ్యం అని వారు అన్నారు. ఇప్పటికైనా చరిత్ర గుణపాటాలను అర్థం చేసుకొని లెనిన్ చూపిన సిద్ధాంత వెలుగులో భారత దేశంలో విప్లవోద్యమ నిర్మాణానికి పూనుకోవాలని వారు పిలుపునిచ్చారు.అదే మార్క్సిస్ట్ మహోపాధ్యాయుడు లెనిన్ కు అర్పించే నిజమైన నివాళి అవుతుందని సిపిఐ ఎంఎల్ ఆవిర్భవించిన చారిత్రాత్మక రోజున విప్లవకారులంతా ఆ కర్తవ్యాన్ని చేపట్టాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లందు పట్టణ కార్యదర్శి యాకూబ్ షావలి, నాయకులు పాయం వెంకన్న, శేషయ్య, పిల్లి మల్లేష్,వీరన్న, బొల్లి రవి,సందీప్,నాయిని కృష్ణ,పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

# చదువుపై మమకారంతో వివాహిత బలవన్మరణం



### –పురుగుమందు తాగి ఆత్మహత్య

చంద్రుగొండ ,సూర్య (మేజర్ న్యూస్) – ఉన్నత చదువులు చదువుకుంటానని చెప్పిన వినకుండా తనకు వివాహం చేశారంటూ వివాహిత పురుగుల మందు సేవించి బలవన్మరణానికి పాల్పడిన ఘటన చంద్రుగొండ మండలం మంగయ్య బంజర్ లో జరిగింది. చంద్రుగొండ ఎస్సై మాచినేని రవికుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. చంద్రుగొండ మండలం మంగయ్య బంజర గ్రామానికి చెందిన దేవకి (23) పురుగులు మందు తాగి బలవన్మరణానికి పాల్పడింది. డిగ్రీ పూర్తి చేసిన మృతురాలు దేవకి పై చదువులు చదువుకుంటానని తల్లిదండ్రులకు చెప్పింది. తల్లి పద్మ తన ఆరోగ్యం బాగుపడటం లేదని కూతురికి నచ్చజెప్పి దుబ్బ తండ గ్రామానికి చెందిన యువకుడితో గత నెల 28న వివాహం చేశారు. 16 రోజుల పండుగకు మంగయ్య బంజర గ్రామానికి వచ్చిన దేవకి ఈ నెల 14వ తారీకు రాత్రి ఇంట్లో అందరూ నిద్రిస్తుండగా పురుగుల మందు తాగింది. అది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను జూలూరుపాడు ఆసుపత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమంగా ఉందని కొత్తగూడెం తీసుకెళ్లారు. అక్కడి నుంచి ఖమ్మం ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందింది. చంద్రుగొండ తహశీల్దార్ సంధ్యారాణి, ఆర్ఐ అక్బర్ బాబా, సమక్షంలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో శవపంచనామా నిర్వహించారు. మృతురాలి తల్లి పద్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవి తెలిపారు.

# శివాలయంలో అన్నదానం...

### –స్వామివారిని దర్శించుకున్న డిఎస్పి, తహశీల్దార్



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).** మండల కేంద్రంలో హరిహర క్షేత్రంగా పేరుగాంచిన శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానానికి ఉప దేవాలయం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో సోమవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఆలయంలో ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, గోత్రనామార్చనలు, ధూపసేవా ,నాగ హారతి, ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని తహశీల్దార్ దోమల జగదీశ్వర్ ప్రసాద్ దంపతులు ఏర్పాటు చేశారు. కొత్తగూడెం క్రైమ్ బ్రాంచ్ డిఎస్పి మల్లయ్య స్వామి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వారికి తొలుత ఆలయ ధర్మకర్త మారగాని శ్రీనివాసరావు ఘన స్వాగతం పలికారు. పూజల అనంతరం ఆలయ అర్చకులు శాలవతో సత్కరించి, ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ ప్రతి సోమవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసే అన్నదాన కార్యక్రమానికి అన్నదాతలుగా పాల్గొనదలచిన భక్తులు ఆలయ సిబ్బంది సెల్ నెం 9959108107 ను సంప్రదించాలన్నారు.

# నూతన దంపతులకు ఆశీర్వాదం



**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)**

మండల పరిధిలోని అంజనాపురం గ్రామానికి చెందిన బాణావత్ చీనా, సాములు కుమార్తె బాణావత్ నాగమణి, సుధాకర్ దంపతులను మాజీ ఎంపీటీసీ భూక్యా సేవాలాల్, మాజీ సర్పంచ్ భూక్యా ఆనందరావు, బాణావత్ నర్సింహ, నూనావత్ రెడ్యాలు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కైపు రామచంద్రారెడ్డి, ఎస్ కె.పాషా, బాలిరెడ్డి, భూక్యా శ్రీకాంత్, బానావత్ అశోక్, బానావత్ మల్సూర్లు పాల్గొన్నారు.

# త్రివేణి విద్యార్థులకు అభినందన

లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్) స్థానిక త్రివేణి పాఠశాల విద్యార్థులను తెలంగాణా బాలోత్సవ్ కన్వీనర్ ఆచార్య మద్దెల శివకుమార్ అభినందించారు. బాలోత్సవ్ నృత్య ప్రదర్శన, వ్యాసరచన, ఎ కవితారచన, యోగాసనాలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి బహుమతులు గెలిచిన విద్యార్థులను కలిసి ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణా బాలోత్సవ్ ముఖ్య ఉద్దేశం విద్యార్థులలో ఇమిడి ఉన్న ప్రతిభా పాటవాలను బయటకు తీయటానికి చక్కని వేదిక అని తెలిపారు. తల్లిదండ్రులు విద్యార్థులను అన్నిరకాల పోటీలలో పాల్గొనేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సింగ్ అకాడమిక్ ఇన్చార్జ్ వరప్రసాద్, ఫాతిమా అదేవిదంగా బాలోత్సవ్ కార్యదర్శులు అల్లి శంకర్, స్టీవెన్ లాజరస్లు పాల్గొన్నారు.



# ఘనంగా లెనిన్ 154 జయంతి ఉత్సవాలు



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్).
మార్క్ స్ట్ మహా ఉపాధ్యాయులు కార్మిక వర్గ రష్యా సోషలిస్టు విప్లవ నేత లెనిన్ 154వ జయంతి ఉత్సవాల సందర్భంగా సోమవారం మండలంలోని కొల్లాపురంలో గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది.న్యూడెమోక్రసీ జెండాను ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ రమేష్ ఎగరవేశారు. అనంతరం ప్రగతిశీల యువజన సంఘం ఇల్లందు మండల కార్యదర్శి రావూరి ఉపేందర్ రావు అధ్యక్షత వహించిన సభలో సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం,వరంగల్ జిల్లాల ఏరియా కమిటీ సభ్యులు జే.సీతారామయ్య,ఐఎఫ్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.రాసుద్దీన్ ప్రసంగించారు.
ఈ సందర్భంగా జె.సీతారామయ్య మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం,పీడిత ప్రజల విముక్తి కోసం దోపిడీ లేని రాజ్య స్థాపనకై రష్యాలో కామ్రేడ్ లెనిన్ నాయకత్వంలో కార్మిక వర్గం సాయుధంగా తిరుగుబాటు చేసి జార్జ్ నిరంకుశ చక్రవర్తులను మట్టికరిపించి కార్మికవర్గ రాజ్యాన్ని స్థాపించాడని పేర్కొన్నారు. మార్క్సిస్టు సిద్ధాంత వేత్తల్లో ఒకరుగా మారిన లెనిన్ ప్రపంచ దేశాలకు విప్లవాన్ని సాధించే మార్గాన్ని చూయించాడని ఆయన పేర్కొన్నారు.భారత దేశంలో దోపిడి వ్యవస్థ నిర్మూలనకోసం 1969లో ఏప్రిల్ 22న లెనిన్ జయంతి సందర్భం గా "భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు)పార్టీ ఆవిర్భవించిందని ఆయన తెలి పారు. దేశంలో భూమి సమస్య ప్రధానంగా కూడు,గూడు,దోపిడీ లేని సమాజం సాధన కోసం నూతన ప్రజాస్వామిక విప్లవమే లక్ష్యంగా సిపిఐ(ఎం-ఎల్)ఆవిర్భ వించిందని అన్నారు.ఈ లక్ష్యసా ధన కోసం ఈ 54 సంవత్సరాల లో సిపి రూపొందించిన ప్రతిఘట న సిద్ధాంతాన్ని ముందుకుతీసుకె ళ్లేందుకు ప్రయాణం చేసిన చంద్ర పుల్లారెడ్డి,దేవులపల్లి వెంకటేశ్వర రావు,పొట్ల రామనరసయ్య నుండి ఎల్లన్న,లింగన్న,పాషన్న దాకా ఎందరో వీరపుత్రులు తమ విలువైన ప్రాణాలను త్యాగం చేశారని కార్మికవర్గ జెండాను తమ రక్తంతో మరింత ఎరుపెక్కించారని ఆయన తెలిపారు. అమరుల ఆశయాలను ముందు కు తీసుకెళ్లాల్సిన అవసరం యువతకు ఎంతైనా ఉందని తెలిపారు. దేశంలో పీడితుల ప్రజారాజ్యం సాధించేందుకు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మోకాళ్ళ సుగుణ, చీమల మల్లమ్మ,బొర్ర విజయ,కళ్యా ణి,కల్తీ సుగుణ,మల్లేష్,అభిషేక్, కుంజ రామ చందర్,భద్రయ్య, భద్రమ్మ,విగ్నేష్, అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలి, కనీస సౌకర్యాలని నెలకొల్పాలి. -ఐ ఎఫ్ టీ యూ, ఏ ఐ కే ఎం ఎస్




పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐ ఎఫ్ టి యు),అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్)ఆధ్వర్యంలో పాల్వంచ మండలం రెడ్డిగూడెంలోని ఉపాధి హామీ కూలీల సమస్యలపై సర్వే చేసి జనరల్ బాడీ నిర్వహించడం జరిగింది.అనంతరం భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వ%శీ% నిర్వీర్యం చేస్తుందని బడ్జెట్లో నిధులను తగ్గిస్తూ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయడం కోసం ప్రభుత్వం పూనుకుంటుందని వారన్నారు. అందులో భాగంగానే నేషనల్ మొబైల్ మానిటరింగ్ సర్వీసింగ్ తీసుకువచ్చి మొబైల్ యాప్ ని ప్రవేశపెట్టి కార్మికుల మనోభావాలను దెబ్బతీస్తుందని వారన్నారు ఏజెన్సీలో ఇంటర్నెట్ సమస్యల తోటి సెల్ ప్రాబ్లం తోటి హాజరు నమోదు కాకపోవడంతో గంటలు తరబడి వేచి చూసి ఆబ్ సెంట్ పడే పరిస్థితి కూడా వస్తుందని వారు అన్నరు. గతంలో మెట్ లు ఉంటే వారిని తగ్గిస్తూ ఇప్పుడు సెల్ పేరుతో నడిపిస్తున్నారని వారన్నారు. పనిచేసే ప్రదేశాలలో కనీస సౌకర్యాలు లేక పెరిగిన ఉష్ణోగ్రతతో అనేకమంది ఎండ దెబ్బకు గురవుతున్నారని వారికి ప్రథమ చికిత్స కూడా అందించే పరిస్థితుల్లో ఈ పాలకులు ప్రభుత్వాలు లేవని అన్నారు. పనిచేసే ప్రదేశంలో ఏఎన్ఎం,మంచినీరు, రవాణా సౌకర్యాలు కల్పించే పరిస్థితి కూడా లేదని అవి కూడా కార్మికుల నుండి వసూలు చేస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని ఎలాంటి కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి రూ 750 లు ఇవ్వాలని అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు ఇవ్వాలని అప్లై చేసుకున్న రైతులకి వ్యవసాయ భూములలో పని కల్పించాలని,తట్టలు పారలు పలుకులు టెంటు మజ్జిగ మంచినీరు వైద్యం ప్రభుత్వమే కల్పించాలని వడదెబ్బతో దెబ్బతిన్న కార్మికులకు ప్రభుత్వ వైద్య సౌకర్యం కల్పించాలని,మరణించిన కుటుంబాలకు రూ 50 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని పెండింగ్లో ఉన్న ఆర్థికాన్ని ఇవ్వాలని వారానికి ఒకసారి మస్టర్ స్లిప్పు చూంచాలని రెండు పూటలా ఫోటోలు తీసే నిబంధనలను రద్దు చేయాలని పిఎఫ్ ఈ ఎస్ ఐ పి ఆర్ సి సౌకర్యాన్ని అమలు చేయాలని ఏపీఓ వాళ్ళని పర్మినెంట్ చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్యగా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు వీరమల్ల మల్లయ్య ప్రగతిల మహిళా సంఘం పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు వీరమల్ల ఉమ,మెట్ లు రామ్మూర్తి జైపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి,ఉపేందర్ రెడ్డి,యాస సతీష్ రెడ్డి కార్మికులు లింగయ్య వీరమల్ల ఎలేందర్,నాగమణి,జ్యోతి,మల్లమ్మ,గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ నామా



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) -మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నేత పుచ్చకాయల నడిపి కృష్ణయ్య, హైమావతి దంపతుల కుమారుడు సాయి, వసంత ల వివాహ వేడుక సోమవారం రాత్రి రేపల్లెవాడ గ్రామంలో నిర్వహించారు. ఈ వేడుకలో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ పక్ష నేత ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.. అనంతరం నూతన వధూవరులకు నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు (బాబు), జడ్పీటీసి కొనగండ్ల వెంకటరెడ్డి, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, జిల్లా నాయకులు మేడా మోహన్ రావు, మండల ఉపాధ్యక్షులు ఉన్నం నాగరాజు, సత్తి నాగేశ్వరరావు, మద్దిరాల చిన్నపిచ్చయ్య, మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కేలోత్ శ్రీనివాస్ నాయక్, గాదె లింగయ్య, గుగులోత్ రమేష్, నరుకుళ్ళ వాసు, మారుతి సత్యనారాయణ, కొడెం రాంబాబు, అచ్చెన్న రాము, చంద్రుగొండ, రావికంపాడు గ్రామ శాఖ అధ్యక్షులు సూర వెంకటేశ్వర్లు, భూపతి రమేష్, మండల యువజన ప్రధాన కార్యదర్శి పోశం హనుమంతరావు, పద్దం నాగరాజు, మడకం నాగరాజు, ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో సీట్లు సాధించిన విద్యార్థులకు అభినందనలు



లక్ష్మీదేవి పల్లి,సూర్య(మేజర్ న్యూస్)- ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ తెలంగాణ గురుకులంలో ప్రవేశ పరీక్ష రాసి సీట్లు సాధించిన విద్యార్థులను అభినందించారు. మండలపరిధిలోని శ్రీనగర్ కాలనీ పంచాయతీ ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన నిరుపేద కుటుంబంలో పుట్టిన విద్యార్థులు హంసిని, రిత్విక్ అభిరామ్ లను సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎం. జ్యోతిరాణి బొకే ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు సురేందర్, శ్రీలత, కళ్యాణి, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం



మణుగూరు,సూర్య(మేజర్ న్యూస్)- మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్ డి వీ రాయల్ పంక్షన్ హాల్ నందు చింతల యెల్లయ్య -కొమరమ్మ దంపతుల కుమారుడు రాందాస్ -శివ సాత్విక వివాహ రిసెప్షన్ వేడుకలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలోమణుగూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పీరినాకి నవీన్,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## గాలి దుమారానికి ఇంటిపై పడిన భారీ వృక్షం

**- ఇంటి పైకప్పు ధ్వంసం రెండు లక్షల ఆస్తి నష్టం**

చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్) - ఒక్కసారి వచ్చిన గాలి దుమారానికి ఇంటి ముందున్న భారీ వేప చెట్టు విరిగి ఇంటిపై పడి ఇళ్ళు ధ్వంసమైన ఘటన మండల పరిధిలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం అకస్మాత్తుగా వచ్చిన గాలి దుమారానికి గ్రామానికి చెందిన అబ్దుల్ నబీ ఇంటి ముందు ఉన్న భారీ వేప చెట్టు అతని ఇంటిపై పడిపోయింది. దీంతో అతని ఇంటి పైకప్పు రేకులు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. అలాగే ఇంట్లో ఉన్న వంట సామాగ్రి పూర్తిగా దెబ్బ తిన్నాయి. దీంతో సుమారు రూ 2 లక్షల ఆస్తి నష్టం వాటిల్లినట్టు బాధితుడు అబ్దుల్ నబీ తెలిపాడు. తమది నిరుపేద కుటుంబమని ప్రభుత్వమే తమను ఆదుకోవాలని బాధితులు వేడుకున్నాడు.



# తెలంగాణ ప్రజల హక్కులు కాపాడాలి అంటే బీ.ఆర్.యస్ ఎంపీలు పార్లమెంట్‌లో ఉండాలి

రానున్న రోజుల్లో బీ.ఆర్.యస్ పార్టీదే భవిష్యత్, కేసీఆర్ పాలన మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు

పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలందరీ సహకారం తో ఖమ్మం లో బీ.ఆర్.యస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం

మోసపూరిత హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది.

ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది.

రైతులకు 25వేల నష్టపరిహారం తో పాటుగా వరి పంటకు రూ. 500 రూపాయలు బోనస్ ప్రభుత్వం వెంటనే ఇవ్వాలి.

సాగునీరు, తాగునీరు ప్రజలకు ఇవ్వకపోవడం తో పాటుగా రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయని కాంగ్రెస్ కి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలి

పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటాం.

రూరల్ మండల బీ.ఆర్.యస్ పార్టీ ముఖ్య నాయకులతో జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు

పాల్గొన్న రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , ఎంఎల్సీ , జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి







**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కులను కాపాడాలి అంటే బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీలు పార్లమెంట్ లో ఉండాలని అలానే కష్టకాలం లో పార్టీకి అండగా నిలబడుతానని ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు తెలిపారు రానున్న రోజుల్లో బీ.ఆర్.యస్ పార్టీదే భవిష్యత్ అన్నారు. సోమవారం నాడు ఖమ్మం రూరల్ మండలం మండలం పల్లెగూడెం గ్రామం లోని సీఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు బీ.ఆర్.యస్ పార్టీ మండల ముఖ్య నాయకులతో జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశం లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ,ఎంఎల్సీ ,జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి తో కలసి పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో ఏనాడు తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం మన రాష్ట్ర ప్రజల ఓట్లతో గెలిచిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల ఎంపీలు మాట్లాడలేదని పేర్కొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో బీ.ఆర్.యస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. శాసనసభ ఎన్నికల ముందు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ఆరు గ్యారెంటీలను నమ్మి కాంగ్రెస్ కు ఓటేసి తప్పు చేశామని రైతులు, ప్రజల నుండి వినిపిస్తుందని తెలంగాణ ప్రజలు తిరిగి కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. సాగునీరు, తాగునీరు లేక రైతాంగం తో పాటుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. రైతులకు ఎకరాకు 25 వేలు పంట నష్టపరిహారం తో పాటుగా కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు పండిన వరి పంటకు రూ. 500/- వందల రూపాయలు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు బిడ్డగా ఎప్పుడు రైతు శ్రేయసు కోసం ఆలోచిస్తా అని అందులో భాగంగానే నష్టాల్లో ఉన్న రాజేశ్వరపురం షుగర్ ఫ్యాక్టరీ కొనుగులు చేసి ఆనాటి నుండి నేటి వరుకు రైతుల కోసమే నడపడం జరుగుతుందని గుర్తు చేశారు. గ్రామాల్లో పార్టీ శ్రేణులు ప్రజల వద్దకు వెళ్లి కేసీఆర్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందించిన తీరును వివరించాలని కోరారు, రైతుల కోసం రైతు బంధు, రైతు బీమా లాంటి విప్లవాత్మక పథకాలు దేశం లోనే ఎక్కడ లేవని అలాంటి పథకాలను తెలంగాణ రాష్ట్రం లో అమలు చేసి రైతుకు పెట్టుబడి సహాయం, పుష్కలంగా సాగునీరు, ఉచిత విద్యుత్, పంట కొనుగోలు చేసి రైతు కుటుంబాలకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు కేసీఆర్ అన్నారు. తను ఎంపీ గా గెలవకముందు ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఒక్క నేషనల్ హైవే కూడా ఉండేది కాదని తరువాత కేంద్రం పై పోరాడి పలు రోడ్లను నేషనల్ హైవే లాగా మార్చడం తో పాటుగా వందల కోట్ల నిధులు కేంద్రం నుండి తీసుకువచ్చి ఎన్నో గ్రామాల మధ్య లింక్ రోడ్లను బీటీ రోడ్లగా మార్చమని గుర్తు చేశారు అలానే రైల్వే పనులు కూడా పూర్తి చేసుకున్నమన్నారు. పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని ఆయన బరోసా ఇచ్చారు. ఈ సమావేశం లో జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు, జడ్పీటీసీ వరప్రసాద్, ఎంపీపీ బెల్లం ఉమా, వైస్ ఎంపీపీ దర్గయ్య, లక్ష్మణ్, పేరం వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు



## బస్సు ఢీ కొట్టడంతో మృతి చెందిన రెండు గేదెలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
బస్సు ఢీకొనడంతో రెండు గేదెలు మృతి చెందాయి. పెనుబల్లి మండలం తుమ్మలపల్లి గ్రామ శివారులో జాతీయ రహదారిపై భద్రాచలం వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్ బస్సు ఢీ కొనడంతో తుమ్మలపల్లి గ్రామానికి చెందిన నారగాని శ్రీనివాసరావు అనే రైతుకు చెందిన రెండు గేదెలు మృత్యువాత చెందాయి. మరో రెండు గేదెలకు తీవ్ర గాయాలయ్యాయి. మృతి చెందిన గేదెల విలువ రూ.2 లక్షలు ఉంటుందని యజమాని శ్రీను తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.



## ప్రజల దాహార్తిని తీర్చడమే చలివేంద్రాల లక్ష్యం



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
ప్రజల దాహార్తిని తీర్చడమే చలివేంద్రాల లక్ష్యమని గిర్దావర్ గుగులోతు లక్ష్మణ్ తెలిపారు. రెవిన్యూ కార్యాలయానికి వచ్చే వారికి తాగునీటిని అందించేందుకు ఆ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంబించారు. ఎండ తీవ్రత అదికంగా ఉన్నందున ప్రదాన కూడలి ప్రాంతాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన ఐక్యరాజ్యసమితి మెంబర్

### జోగ్ రామ్ నాయక్



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**
ఏప్రిల్ 22 ఖమ్మం నగరం ఖమ్మం పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థిగా గిరిజన ముద్దుబిడ్డ మాజీ గవర్నమెంట్ న్యాయవాది హైకోర్టు ప్రస్తుత న్యాయవాది ఐక్యరాజ్యసమితి మెంబర్ తేజావత్తు జోగ్రామ్ ఖమ్మం బంజారా భవన్ నుండి 75 కార్లతో ర్యాలీతో ఖమ్మం కలెక్టరేట్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగింది. విద్యావంతుడు రాజకీయ విశ్లేషకుడు రాజ్యాంగ స్ఫూర్తి కలిగిన జోగ్రామ్ నామినేషన్ వేశారు ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు బస్కి నాయక్ బానోతు కిషన్ నాయక్ సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు లౌడియా రేఖ నాయక్ బానోతు సునీల్ నాయక్ బానోతు సేన మాన్సింగ్ నాయక్ దేవమ్మ ప్రజా సంఘ నాయకులు కుల సంఘ నాయకులు పాల్గొని నామినేషన్ కార్యక్రమాన్ని దిగ్విజయంగా చేశారు



# వ్యవసాయ పంటలకు మద్దతు ధర తీసుకువస్తాం...

## ఖమ్మం మార్కెట్ యార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు







**ఖమ్మం, (సూర్య బ్యూరో):** రైతులు పండించిన ప్రతీ పంటకు మద్ధతు ధర ఇవ్వటానికి చట్టం తీసుకురావాలని తాను పార్లమెంటులో డిమాండ్ చేశానని సిట్టింగ్ ఎంపీ అయిన నామ నాగేశ్వరరావు చెప్పారు. సోమవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ను సందర్శించి రైతులతో మాట్లాడారు. స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలని రైతులకు మద్ధతు ధర ఇవ్వాలని పార్లమెంటులో పోరాడానని రైతులకు నామ వివరించారు. "చట్టాలుంటే రైతులకు మద్ధతు ధరపై హక్కు ఉంటుంది. డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయకుండా కేంద్రం మొండివైఖరి అవలంభించడం వల్ల రైతులకు తీరని నష్టం జరుగుతుందని నామ చెప్పారు.

**కాంగ్రెస్ కరవు తీసుకువచ్చింది...**

కాంగ్రెస్ తెచ్చిన కరవు వల్ల పంటలు దెబ్బతిన్నాయని రైతులు తీవ్రంగా నష్టపోయారని నామ నాగేశ్వరరావు చెప్పారు. రైతు సమస్యలు పరిష్కరించాలంటే బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంటులో ఉండాలని అన్నారు. "రైతుల సమస్యలపై బీజేపీ, కాంగ్రెస్ ఏమీ మాట్లాడరు, వడ్లు కొనాలని మాట్లాడాలని మేం డిమాండ్ చేశాం. బీఆర్ఎస్ ఎంపీలను గెలిపిస్తే తెలంగాణ రైతుల గొంతుక వినిపిస్తాం, రైతుబంధు ఫ్రీ కరెంటు, తెలంగాణ రైతు బిడ్డకు రైతుకు అండగా ఉంటాం. మద్ధతుధరకు చట్టబద్ధత తీసుకువస్తాం"అని నామ నాగేశ్వరరావు వివరించారు.

**-మీరే రావాలి అన్న రైతులు**

కాంగ్రెస్ నాయకులు మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకున్నారని పలువురు రైతులు చెప్పారు. కేసీఆర్ హయాంలో ఎండాకాలంలో సాగు నీరు అందిందని, రైతుబంధు ఆగలేదని రైతులు పేర్కొన్నారు. అందుకే రైతుల సంక్షేమం కోసం ఈ సారి పార్లమెంటు ఎన్నికల్లో మీరే రావాలి అని రైతులు ముక్తకంఠంతో చెప్పారు.

**-రైతులతో మాట్లాడిన నామ**

పెట్టుబడి ఎంత అయిందని, గిట్టుబాటు ధర వస్తుందా అని నామ రైతులను ప్రశ్నించారు. గిట్టుబాటు ధర రావడం లేదు. మేమే నష్టపోతున్నాం 300రూపాయల కూలీ అయిందని రైతులు ఆవేదనగా చెప్పారు. వైరస్ వల్ల దిగుబడి తగ్గింది. రవాణ ఖర్చుల భారం పడుతోందని రైతులు నామకు చెప్పారు. తాము మార్కెట్ అభివృద్ధి చేసి రైతులకు, హమాలీలకు సౌకర్యాలు కల్పించామని నామ గుర్తు చేశారు.

**-రైతుల కష్టాలు విన్నాను...**

మిర్చికి ఖమ్మం నంబర్ వన్ మార్కెట్ అని తాను రైతుల బాధలు విన్నానని నామ చెప్పారు. పెట్టుబడి పెరిగిందని, మద్దతు రేటు రాలేదని, పురుగుమందుల ధరలు పెరిగాయని రైతులు చెప్పారు. కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తామని నామ చెప్పారు. "వరి చాలా దిక్కులా దెబ్బతింది, నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశాం, రైతుబంధు ఇవ్వలేదు, కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు చేయలేదు, హామీల హామీలు ఇచ్చి ఓట్ల కోసం మోసపుచ్చారు." అని నామ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, మాటేటి నాగేశ్వరరావు, చిన్ని కృష్ణారావు, సతీష్, నరేష్, మెంతుల శ్రీశైలం, కోలేటి నవీన్, గునుగుంట్ల వాసు, తాళ్లూరి శ్రీనివాస్, చీకటి రాంబాబు, కృష్ణప్రసాద్ తదితరులు ఉన్నారు.

# అనాధలకు అన్నదానం

## ఘనంగా ఐపీఎస్ శిప్ర శ్రీవాస్తవ జన్మదినం



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఎప్రిల్ 22)తెలంగాణ రాష్ట్ర ఇన్‌కం ట్యాక్స్ కమీషనర్ సతీమణి ఏపీఎస్ శిప్ర శ్రీవాస్తవ జన్మదినం సందర్భంగా సోమవారం ఖమ్మం రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతంలో ఉన్న అనాధలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జీవన్ లాల్ యువసేన ఆధ్వర్యంలో యువకులు సీఐఎస్ఎఫ్ లో ఏఐజీ పనిచేస్తున్న శిప్ర శ్రీవాస్తవ పుట్టిన రోజు కేక్ కట్ చేసి సంబురాలు జరిపారు. రైల్వే స్టేషన్ ప్రాంతలోని అనాధలను కలిసి వారి అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో జీవన్ లాల్ యువసేన జిల్లా నాయకులు అజ్మీర వీరన్న, బండారు కఅప్ణ, వాంకుడొత్ నరేష్ నాయక్,జూపల్లి రాము, చీకుర్తి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో లెనిన్154 వ జయంతివేడుకలు

**వైరా. సూర్యమేజర్ న్యూస్:**

వైరా మండల కేంద్రం లో పార్టీ డివిజన్ ఆఫీస్ ఆఫీస్ విక్రమ్ భవన్ లోఏప్రిల్ 22న సిపిఐ ఎంఎల్ మాస్ లైన్( వి ఐ లెనిన్ 154వ జయంతి) పార్టీ 55వ ఆవిర్భావం సందర్భంగా, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అరుణ పతాకాన్ని పార్టీ వైరా మండల కార్యదర్శి, డివిజన్ నాయకులు ఎల్డండి బాబుఆవిష్కరించారు. ఈ సందర్భంగా, హాజరైన పార్టీ రాష్ట్ర నాయకులు సి వై పుల్లయ్య మాట్లాడుతూ,దేశంలో పేద, ధనికఅంతరాలు పోయి మనుషులందరూ సమానంగా జీవించే సోషలిస్ట్ సమాజం సిద్ధించుటకు నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారా పోరాడి సాధించు కోవాలని పిలుపునిచ్చారు. భారత దేశం పెట్టుబడిదారీ దేశంగా మారిందని, పాలకవర్గాలు బహుళ జాతీ కార్పొరేట్ వర్గాలకు దేశాన్ని దోచిపెడుతున్నాయని ఆయన విమర్శించారు. దేశంలో మెజారిటీగా చిన్న భూకమతాలు కలిగిన రైతాంగం ఉందని,వ్యవసాయ రంగాన్ని వదలి కార్మికవర్గం వైపు మళ్లుతున్నారని, దేశం పారిశ్రామికంగా, పెట్టుబడి దారీ దేశంగా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఈ పరిస్థి తులలోపెట్టుబడిదారీ వర్గాలు కార్మికుల, పేదల శ్రమను లిబ రలైజేషన్, ప్రైవేటైజేషన్ గ్లోబలైజేషన్ సిద్ధాంతం ముసుగులో దోచుకుంటున్నారనిఆయన విమర్శించారు. అధికారంలో ఉన్న దేశ పాలకవర్గాలు ప్రభుత్వ వనరులనుకార్పొరేట్ వర్గాలకు కట్టబెడుతున్నారని,ముఖ్యంగా ఆదాని, అంబానీ, టాటా బిర్లాల కు విమానయానాలను, ఓడరేవులను, బ్యాంకులను, జీవిత భీమాలను పోస్ట్ ఆఫీస్ లను, సముద్రాలను, బ్యాంకులను నిలువునా అమ్ముతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయిందని, దేశం అప్పులపాలయిందని అన్నారు. కార్పొరేట్ వర్గాలు తీసుకున్న ఋనాలను మాఫీ చేసినారని, పేదలపై అధికధరలు, పన్నులు పెంచుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అడ్డదారులలో అధికారాన్ని చేజిక్కించుకోవడానికిప్రధాని నరేంద్రమోడీ బి జె పి,ఆరెస్సెస్ కనుసన్నలలో మనువాద మతోన్మాదన్ని రెచ్చగొడుతున్నారని, ఆవుని పవిత్ర జంతువుగా భావిస్తు, దాని మాంసం తిన్న వారిని చంపుతున్నారని, గుజరాత్, ముజాఫర్ నగర్, మణిపూర్, బెంగుళూర్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీలలో ముస్లింలను, ఆదివాసులను, గిరిజనులను, క్రిస్టియన్లను దారుణంగా చంపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంఘ్ పరివార్ దుర్మార్గలను వ్యతిరేంకించిన మేధావులను, రచయితలను, కవులను నిర్భందిస్తున్నారని, ఉపా, దేశాద్రోహ కేసులు పెడుతున్నారని అయనన్నారు. దేశంలో జరుగుతున్న 18వ పార్లమెంట్ ఎన్నికలలో మోడీ శ్రీరాముడిని పవిత్రంగా భావిస్తు అయోధ్యలోఅక్రమ పద్ధతులలో బాబ్రీ మసీదు కూల్చి రామాలయం నిర్మించి, రాముడిని ఎన్నికలలో క్యాండిడేట్ ను చేసి ప్రచారం చేసి 3వ సారి అధికారంలోకి రావాలని పథక రచన పన్నుతున్నారని ఆయన అన్నారు. దేశంలో మనువాద మతోన్మాద ఫాసీజం ప్రమాదం పెరిగిపోతుందని, మైనారిటీలకు, క్రిస్టియన్లకు రక్షణ కరువైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగంలో పేర్కొన్న కనీస ప్రజాస్వామ్యం, పౌర హక్కులు, మృగ్యం అవుతున్నాయని, ధ్వంస రచనకు పునుకుంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి, అరెస్సెస్ దాని మిత్ర పక్షాలను ఓడించాలని,దేశాన్ని కాపాడుకొనుటకు ప్రజలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ డివిజన్ కార్యదర్శి కె అర్జునరావు, డివిజన్ నాయకులు కె దర్గయ్య, ఎస్ కె నాగులు మీరా,ఇఫ్ట్ వైరా ఏరియా కార్యదర్శి డి శ్రీనివాసరావు, కన్నెగంటి వెంకటి తదితరులు పాల్గొన్నారు.



# లెనిన్ జయంతి... పార్టీ జెండా ఆవిష్కరణ

## ఈ ప్రజా యుద్ధ పందా నిజమైన పోరాటపు పందా..మండల కార్యదర్శి వై ప్రకాష్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లిఏప్రిల్ 22)మండలం పేరుపల్లి గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆవిర్భవ దినోత్సవం కామ్రేడ్ లెనిన్ జయంతి సందర్భంగా పార్టీ జెండాను ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం వై ప్రకాష్ మాట్లాడుతూ.. భారత దేశంలో విప్లవం విజయవంతం కావాలంటే అందరికీ తినటానికి తిండి ఉండటానికి ఇల్లు బట్ట దున్నుకోవడానికి భూమి కావాలంటే దీర్ఘకాలిక ప్రజాయుద్ధపంద సరైన మార్గమని రివిజన్ నిజాన్ని వ్యతిరేకించి ఇదే రోజున 1969 ఏప్రిల్ 22న లెనిన్ జయంతి సందర్భంగా కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి నాయకత్వంలో పార్టీ నిర్మాణం జరిగిందని భూస్వామ్య పెట్టుబడిదారులకు పటేల్ పట్వారిలా పెత్తందారుల ఫారెస్ట్ దోపిడీలకు వ్యతిరేకంగా ప్రజలను కార్మికులను రైతు కూలీ యువజన విద్యార్థులను ఐక్యం చేసి అనేక పోరాటాలు నిర్వహించి అనేక విజయాలు సాధించుకోవడం జరిగిందని,ప్రధానంగా భూమిలేని అన్ని వర్గాల పేద ప్రజలకు పోడు భూములు లక్షలాది ఎకరాలు నరికించి ప్రజలకు పంచి పెట్టడం జరిగిందని ఈ క్రమంలో దాదాపు 15 వేల మంది వీరులు వనితలు అమరులయ్యారని నాటి నుండి నేటి వరకు అనేక అవకాశవాద అతివాద ఆర్థికవాద ఒంటెద్దు పోకడలకు గురి అయ్యి కొంతమంది పెత్తందారులు పార్టీని అనేకసార్లు చీల్చి ప్రజలకు ద్రోహం చేసినారని అయినా సిపిఐ ఎంఎల్ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకత్వంలో నూతన ప్రజాస్వామ్యక విప్లమే ధ్యేయంగా ప్రజాయుద్ధ పందాయే సరైన మార్గమని ఉద్యమాలు కొనసాగిస్తూ ప్రజల కోసం పనిచేస్తుందని గోదావరిలోయ ప్రతిఘటన ఉద్యమంలో అమరులైన వారి ఆశయాల సాధన కోసం మనమందరం ఐక్యంగా పనిచేసినప్పుడే వారికిచ్చే నిజమైన నివాళులు అని వారి బాటలో మనమందరం పయనించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల నాయకులు కే శ్రీనివాస్ రెడ్డి అల్లం గురవయ్య చంద్రయ్య నాగేశ్వరరావు గోపయ్య రాంబాబు సుగుణ లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# బస్టాండ్ లో నిర్విరామంగా మజ్జిగ పంపిణీ

## 21వ రోజు మజ్జిగ పంపిణీ చేసిన కొలికపోగు అంజయ్య

**కల్లూరు,సూర్య మేజర్ న్యూస్:**

పుట్టినరోజు, పెళ్లి రోజు ఏ ఇతర సందర్భాలైతేనేమి కావచ్చు కానీ ఆర్టీసీ ఆధ్వర్యంలో ఎండాకాలంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి మండల కేంద్రంలోని నూతన బస్టాండ్ ఆవరణంలో 60 రోజుల మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి దాతలు దాతృత్వాన్ని చాటుకుంటున్నారు. నిర్విరామంగా కొనసాగుతున్న మజ్జిగ పంపిణీ 21వ రోజు కార్యక్రమానికి పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామానికి చెందిన కొలికపోగు అంజయ్య తన పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని 200 మందికి మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఆర్టీసీ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమం అద్భుతమైనదని, ప్రజలకు ఎంతో కొంత సహాయపడాలని ఆరాటపడే వారికి తమ దాతృత్వాన్ని చాటుకోవడానికి మజ్జిగ పంపిణీ కార్యక్రమం వేదికగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నా పుట్టినరోజు సందర్భంగా భాగస్వామినైనందుకు ఆనందంగా ఉందని అన్నారు.



# నన్ను పాలేరు ప్రజలు తిరస్కరిఇస్తారని ఊహించలేదు




## పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్:**

ఖమ్మం రూరల్ మండలం లో సోమవారం బి ఆర్ ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం లో మాజీ ఎమ్మెల్యే కందాల మాట్లాడుతూ, పాలేరు ప్రజలు నన్ను ఎందుకు తిరస్కరించారో ఇప్పకి అట్టి విషయం ప్రశ్నార్థకంగానే మిగిలిపోయిందని, అట్టి విషయాన్ని ఈ క్షణం వరకు కూడా జీర్ణించుకోలేక పోతున్నానని కందాల అవేదన వ్యక్తం చేశారు. సహజంగా గెలుపూ ఓటములు సహజమేనని, నేను పాలేరు నియోజక వర్గ ప్రజలకు నేను ఎమ్మెల్యేగా ఉన్నంత కాలం నియోజకవర్గ ప్రజలు అందరూ నా కుటుంబ సభ్యులు గా నేను వారితో ఉంటూ వారు చేస్తున్న ప్రతీ పనిలో వారికి చేదోడుగా, వాదోడుగా ఉన్నానే తప్ప, వారిని ఎన్నడూ చిన్నచూపు చూడటం నాకు తెలియదని కందాల అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బాగంగా పాలేరు నియోజకవర్గ ఓటర్లు అందరూ నామా నాగేశ్వరరావు కారు గుర్తు పై అందరూ ఓటు వేసి ఈ పాలేరు నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీతో నామా నాగేశ్వరరావు ను గెలిపిస్తారని ఆయన నియోజకవర్గ ప్రజలకు పిలుపు నిచ్చారు. అందులో భాగంగా , కూసుమంచి మండల పరిధి కొత్తూరు గ్రామంలో కందాల వివాహ వేడుకల్లో పాల్గొని ,ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసీఫ్పాషా ,మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, యం పీ టీ సీ సభ్యులు రాంరెడ్డి ,మాజీ గ్రామ సర్పంచులు కాసాని సైదులు, కొండ సత్యం ,రైతు సమన్వయ సమితి రామ్ కుమార్ ,గ్రామ శాఖ అధ్యక్షులు లోడిగ సైదులు, భానోతు శ్రీను, స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**గడిచిన 5 ఏళ్లలో ఏ ఒక్క రోజు ప్రజలకు దూరంగా లేను...**
**పాలేరు ను రాజకీయంగా ఎన్నడూ చూడలేదు...**
**కేవలం కుటుంబం లాగా మాత్రమే చూశాను...**
**మరి ఈ నియోజకవర్గ ప్రజలు ఎందుకు ఇలా చేశారో నాకు అర్థం కాలేదు...**
**ఎవరు ఇది అడిగినా కాదనలేను...**
**ఇప్పటికీ ప్రజలు తమ ఇబ్బందులను నాకు ఫోన్ చేసి చెప్తున్నారు...**
**ఏదైనా లోకల్ లోకలే, నాన్ లోకల్ నాన్ లోకలే...**
**ఏనాడైనా జనం కోసమే, జనంలోనే ఉంటా...**
**పాలేరులో నామా గారి కోసం నా తరపున ఓటు అడగండి..**
**ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం లో టిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం లో మాజీ ఎమ్మెల్యే కందాళ కామెంట్స్...**

**గడిచిన 5 ఏళ్లలో ఏ ఒక్క రోజు ప్రజలకు దూరంగా లేను...**
**పాలేరు ను రాజకీయంగా ఎన్నడూ చూడలేదు...**
**కేవలం కుటుంబం లాగా మాత్రమే చూశాను...**
**మరి ఈ నియోజకవర్గ ప్రజలు ఎందుకు ఇలా చేశారో నాకు అర్థం కాలేదు...**
**ఎవరు ఇది అడిగినా కాదనలేను...**
**ఇప్పటికీ ప్రజలు తమ ఇబ్బందులను నాకు ఫోన్ చేసి చెప్తున్నారు...**
**ఏదైనా లోకల్ లోకలే, నాన్ లోకల్ నాన్ లోకలే...**
**ఏనాడైనా జనం కోసమే, జనంలోనే ఉంటా...**
**పాలేరులో నామా గారి కోసం నా తరపున ఓటు అడగండి..**

# తెలంగాణ ప్రయోజనాలు కాపాడాలంటే టిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపు ముఖ్యం

**అబద్ధాల కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం నేర్పాలి**

**ప్రజల్లోకి వెళ్లి పనిచేయాలి**

**పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నామ ఎమ్మెల్సీ తాత మధు వద్దిరాజు రవిచంద్ర కందాల**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

ఒక్కసారి మోసపోయాం ఈసారి అలా జరగకుండా జాగ్రత్త పడి బీఆర్ఎస్ ఎంపీలను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని టిఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు సోమవారం తిరుమల పాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో నిర్వహించిన టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశ నిర్వహించారు. ఈ సమావేశంలో నామా నాగేశ్వరావు మాట్లాడుతూ ఎక్కడ వారు అక్కడ బూత్ స్థాయిలో పనిచేసే తన గెలుపుకు కృషి చేయాలి అన్నారు ప్రతి ఇంటికి వెళ్లి కేసీఆర్ చేసిన వృద్ధిని వివరించి ఓటర్ ను చైతన్యపరిచి తన గెలుపుకు పని చేయాలి అన్నారు తెలంగాణ ప్రయోజనాలు కాపాడాలన్న తెలంగాణ వాణి పార్లమెంట్లో వినిపించాలన్న ప్రస్తుత పరిస్థితుల్లో టిఆర్ఎస్ ఎంపీలను గెలిపించవలసిన అవసరం ఉన్నది అని అన్నారు ప్రజల ఆశీర్వాదంతో రెండుసార్లు పార్లమెంట్లు అడుగుపెట్టి తెలంగాణ విభజన హక్కుల కోసం ప్రాజెక్టులో నిధులు నిధులు ప్రజా సమస్యలపై గళం విప్పి అనేక సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు జిల్లాలో ఎనిమిది వేల కోట్ల రూపాయల విలువైన జాతీయ రహదారులు తీసుకురావడం జరిగిందన్నారు కెసిఆర్ ఆశీర్వదించి మీ దగ్గరికి పంపారు అన్నారు అదే రెట్టింపు ఉత్సాహంతో కష్టపడి పనిచేసే గెలిపించాలని కోరారు కెసిఆర్ ప్రజా పాలనలో పదేళ్లలో దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి పదేళ్లలో తెలంగాణలో నెంబర్ వన్ రాష్ట్రంగా జరిగిందన్నారు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి రైతు కార్మిక వర్గాల కోసం పెద్ద ఎత్తున పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ను ఎన్నికలలో గుణపాఠం చెప్పాలన్నారు తనను గెలిపిస్తే కార్యకర్తలకు అండగా ఉండి తలెత్తుకునేలా చేస్తానని చెప్పారు. పార్టీ సీనియర్ నాయకులు తాత మధు మాట్లాడుతూ ఏది ఏమైనా అందరం కష్టపడి పనిచేసే నామా నాగేశ్వరావుని అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు మోసపూరిత





వాగ్దానంతో అధికారంలోకి వచ్చిన బుద్ధి చెప్పాలి అన్నారు మచ్చలేని నాయకుడు మన నామా నాగేశ్వరావు అత్యధిక మెజార్టీతో గెలిపించి మళ్లీ పార్లమెంటుకు పంపించాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు చెందిన మాట్లాడుతూ ఈసారి నామాను రెండు లక్షల మెజార్టీతో గెలిపించాలి అని అన్నారు అమలు కానీ హామీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ కుబుద్ధి చెప్పేందుకు ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారు పార్టీలో ఎంతమంది సీనియర్లు ఉన్నా బీసీ బిడ్డని తనకు రెండోసారి రాజ్యసభకు అవకాశం ఇచ్చారని. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యం అని,గతంలో స్మశానవాటికలు లేక ప్రజలు ఎంతో ఇబ్బంది పడ్డారనీ,దేశవ్యాప్తంగా తెలంగాణలో పట్టణాలు, గ్రామాలు బాగున్నాయని కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇచ్చారు. రైతుల సమస్యలను పరిష్కరించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందనీ, ఆయన అన్నారు అదేవిధంగా పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే అత్యంత గొప్ప పథకం కళ్యాణ లక్ష్మి ,కెసిఆర్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి పథకాలు పార్లమెంట్లో చెప్పినప్పుడు ఇతర రాష్ట్రాలకు చెందిన పార్లమెంట్ సభ్యులు ఆశ్చర్యపోయారు.తెలంగాణ రాకముందు తెలంగాణలో రైతు ఆత్మహత్యలు పెరిగిపోయాయి. విద్యుత్ సక్రమంగా లేదు, తాగునీరు, సాగునీరు, లేక తెలంగాణ ప్రజలు ఇబ్బందులు పడ్డారు.ప్రభుత్వ ఆస్తులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ధారధాత్వం చేస్తుంది. కార్యకర్తల కష్టపడి పనిచేయడం వల్ల మా అందరికి పదవులు వచ్చాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయాలకు చెందిన కళ్యాణ లక్ష్మి, రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు, ఉచిత విద్యుత్తు అందించడం జరిగింది. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామాను అత్యంత మెజార్టీతో గెలిపించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తాళ్లూరు జీవన్ కుమార్ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు బెల్లం వేణు భాష బోయిన వీరన్న జోగుపర్తి వెంకటేశ్వర్లు ఆలస్యం నాగేశ్వరరావు బీరోలు ఎంపిటిసి మాలతి సోషల్ మీడియా అధ్యక్షులు ఆర్మీ రవి రావూరి సురేందర్ పాల్గొన్నారు

# తొలి విప్లవ కుమారుడు.. కమ్యూనిస్టు రాజ్య స్థాపకుడు.. లెనిన్

## సిపిఐ ఎంఎల్ 54వ.పార్టీ పుట్టినరోజు మాస్ లైన్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లిఏప్రిల్ 22)మండలంలోని పోలంపల్లి గ్రామంలో సిపిఐ ఎంఎల్ పార్టీ జెండాను పులకాని సత్తిరెడ్డి ఆవిష్కరణ చేసారు.జిల్లా డివిజన్ నాయకుడు గూగులోతుతేజ నాయక్ మాట్లాడుతూ.అమర్ హై కామ్రేడ్ వి.ఐ.లెనిన్ ప్రపంచ స్వప్నాన్ని నిజం చేసి,విప్లవ సోషలిస్ట్ రాజ్యాన్ని నిర్మించిన మహా త్యాగశిల్పి.నీకు జోహార్ జోహార్.ప్రపంచ విప్లవకారుడు, తొలి విప్లవ కమ్యూనిస్ట్ రాజ్య నిర్మాత కామ్రేడ్. వి.ఐ.లెనిన్ కు జన్మదిన శుభాకాంక్షలు చరిత్ర గతిని మార్చిన శ్రామిక వర్గం మరియు అణచివేతకు గురైన కష్టజీవుల ప్రియతమైన నేత కామ్రేడ్: వి.ఐ.లెనిన్ 1870రోజున జన్మించారు.మెరుగైన ప్రపంచం సాధ్యమని,దానిని సృష్టించే శక్తి మనకు ఉందని చాటిన వ్యక్తి,కామ్రేడ్.లెనిన్.ఆయన ఆదర్శాలు,ఆచరణీయం అవే ప్రపంచాన్ని మార్చాయి.న్యాయం సమానత్వం కోసం చేసిన పోరాటం,శ్రమజీవుల కళల సౌదం సోషలిజం నిర్మాణ పోరాట మార్గదర్శి తను. విప్లవ కమ్యూనిస్ట్ లు మరింత పట్టుదలతో, దృఢదీక్షతో పోరాడవలసిన అవసరంను అతని పుట్టినరోజు మనకు గుర్తుచేస్తుంది. దోపిడీకి గురౌతున్న పీడీతవర్గాలు తమ పోరాటం కొనసాగించాలి, కొనసాగుతుంది. కామ్రేడ్. వి.ఐ.లెనిన్ స్ఫూర్తితో సోషలిజం కోసం, రేపటి శ్రమజీవుల రాజ్యం కోసం పోరాడేందుకు మనం స్ఫూర్తిగా తీసుకుని ప్రతిణ పునుదాం.లెనిన్ యొక్క విప్లవ స్ఫూర్తి కొనసాగిద్దాం.ఈ కార్యక్రమానికి రావుల నాగేశ్వరావు. తాటి పాపారావు. గుగులోతు రాము ధరావత్ సక్రు. అజ్మీర వంశీ. శ్రీధర్ హరిదాసు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ గుమస్తా భూక్య ప్రసాదు మరణానికి కారణమైన అధికారులపై తక్షణమే చర్యలు చేపట్టాలి..

**కొణిజర్ల,సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని అంజనాపురం గ్రామపంచాయతీలో మల్టిపర్పస్ వర్కర్ గా పనిచేస్తున్న భూక్య ప్రసాద్ మరణానికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని వివిధ పార్టీలకు చెందిన నాయకులు సోమవారం ఒకర్కాటనలో డిమాండ్ చేశారు.తనకు రావలసిన నాలుగు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కుటుంబ పోషణ భారం అవుతుందని పంచాయతీ కార్యదర్శిని పలుమార్లు కోరగా స్పందించని పంచాయతీ కార్యదర్శి పై అధికారులకు పిర్యాదు చేసిన కారణంగా తక్షణమే నువ్వు విధుల నుంచి వెళ్ళిపో లేకపోతే నిపై పోలీస్ స్టేషన్లో కేసు పెట్టి నిన్ను బయటకు రాకుండా నిర్బంధం చేయిస్తానని బెదిరించగా మనోవేదనకు గురైన భూక్య ప్రసాద్ గత నెల 28న కలుపుమందు తాగుతూ నేను చనిపోతానని తీసుకున్న వీడియో ద్వారా ప్రచారం జరిగిన విషయం విధాతమే.నాటినుండి నేటి వరకుగత 26 రోజులుగా నరకయాతన అనభవించి మందు వికటించటంతో శనివారం ఉదయం భూక్య ప్రసాద్ చనిపోవడం జరిగినది. ఆయనమరణానికి కారణమైన పంచాయతీ కార్యదర్శి భూక్యా రమేష్ ను సస్పెండ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తన కుటుంబానికి ఆదుకుంటూ 20 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశము కల్పించాలని సంబంధిత అధికారులు ఎంపీడీవో,ఎంపీవో. డిపిఓ .లపై తక్షణమే చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఐఎఫ్టియు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డి శ్రీనివాసరావు జిల్లా సహాయ కార్యదర్శి వై బాబు జిల్లా



కార్యవర్గ సభ్యులు ఎస్కే లాల్మియా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరణించిన ప్రసాద్ కుటుంబానికి సంతాప ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని వారి కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు అన్నివేళలా అన్నదండలు అందిస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు గూగుల్ రాంబాబు రామారావు శ్రీహరి బాబురావు పాల్గొన్నారు.

# ఒక్కసారి బిజెపికి అవకాశం ఇవ్వండి



**– బిజెపి మండల అధ్యక్షుడు భోగి కృష్ణయ్య**

చంద్రుగొండ ,సూర్య (మేజర్ న్యూస్) – త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం భారతీయ జనతా పార్టీ (బిజెపి) అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని బిజెపి మండల అధ్యక్షులు భోగి కృష్ణయ్య ఓటర్లను అభ్యర్థించారు. సోమవార ఆయన బిజెపి శ్రేణులతో కలిసి చంద్రుగొండలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అభ్యర్థి వినోద్ రావు కు ఓటు వేయడం అంటే నరేంద్ర మోడీ కీ ఓటు వేయడమేనన్నారు. బిజెపి ఎన్నికల గుర్తు కమలం పువ్వు పై ఓటు వేసి బిజెపి అభ్యర్థిని గెలిపిస్తే ఈ ప్రాంతంలో ఎన్నడు జరుగనటువంటి అభివృద్ధి పనులు చేస్తామన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్, టిడిపి, బిఆర్ఎస్, కమ్యూనిస్టు, పార్టీలకు అవకాశం ఇచ్చారని. కానీ వాళ్ళు చేసిన అభివృద్ధి శూన్యమేనన్నారు. ఈ ఒక్కసారి భారతీయ జనతా పార్టీని గెలిపిస్తే కేంద్రంలో ఎలాగో నరేంద్ర మోడీ ప్రభుత్వ వస్తుందని దీంతో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని జ్యోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు గూగులోతు రాజేష్, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు మరకల రవీందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు భూక్యరాంపండు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు పోలోజు వంశీకృష్ణ తదితరులు .

## ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల ప్రచార ఇన్చార్జిగా కొదమూరి నియామకం



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొదుమూరి దయాకర్ ను ఖమ్మం కాంగ్రెస్ పార్లమెంటరీ ఎన్నికల ప్రచార ఇన్చార్జిగా నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్యాల జితేంద్ర నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జిగా నియమితులైన కొదుమూరి దయాకర్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంటు ఎన్నికల ప్రచార ఇంచార్జిగా తనను నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అందజేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేంద్ర, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ తొగాడియా కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారెంటీలను విజయవంతంగా అమలు చేయడం జరిగిందన్నారు. ఈ వంద రోజుల పాలనలో ప్రజలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఖమ్మం అభ్యర్థిని ఎవరిని ప్రకటించిన సేవాదళ్ తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించి పార్లమెంట్ అభ్యర్థిని ఘన విజయంతో గెలిపించుకుంటామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సేవాదళ్ నాయకులు కార్యకర్తలు కూడా 17 పార్లమెంటు నియోజకవర్గాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించి 17 కు 17 పార్లమెంటు స్థానాలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు.

## గురుకుల పాఠశాలలో అర్హత సాధించిన విద్యార్థులు



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్):– టేకులపల్లి మండలంలోని సామ్య తండా ప్రాథమిక పాఠశాల నుండి ఆరుగురు విద్యార్థులు గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష రాయగా, ఐదుగురు విద్యార్థులు అర్హత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు. ఫుల్ సింగ్ సోమవారం తెలిపారు. అర్హత సాధించిన వారిలో బానోత్ అనూష, భగవత్ కీర్తన, ఇస్లావత్ గీత, భూక్య మనోహర్, భూక్య కుష్వంత్ లు అర్హత సాధించినట్లు తెలిపారు. అర్హత సాధించినందుకు పాఠశాల హెచ్ఎం తో పాటు తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న తమ్మినేని, సాబీర్ భాష.



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య కుమారుడి వివాహ వేడుకల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎస్ కె. సాబీర్ పాషా పాల్గొని వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు ఆశీస్సులు అందించిన వారు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం.నారటీ ప్రసాద్,సిపిఐ పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు దుగ్గిరాల సుధాకర్, శనగరపు శ్రీనివాసరావు, తదితరులు వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా వైద్యుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి.



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్):** టేకులపల్లి మండలంలోని మేళ్ళమడుగు గ్రామానికి చెందిన వైద్యాధికారి వీసం వెంకటేశ్వర్లు దశ దిన కర్మల సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు.సోమవారం శ్రీనివాస్ రావు అధ్యక్షతన సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వీసం వెంకటేశ్వర్లు బడుగు, బలహీన వర్గాలకు చేసిన వైద్య సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బడే నాగ జ్యోతి , డాక్టర్.ఆలం భిక్షపతి రావు, ప్రిన్సిపాల్ నర్సంపేట మెడికల్ కాలేజీ, వైద్యాధికారి. చింత రమేష్, ఆర్ ఎం ఓ .అనస్థీషియా, వైద్యాధికారులు .కురం సింగా రాజు, గొంది సత్య నారాయణ, ఆరె%శీ% పాపారావు, పుల్లయ్య ,ఈస%శీ% నారాయణ, చీమల పొట్టయ్య, మాజీ సర్పంచులు .వీస%శీ% నీలమయ్య, శ్రీనివాస్ ప్రసాద్ , కారపట్టి వీరాస్వామి , గోగల పాపయ్య ,కొమరం క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్టెల్ నెట్వర్క్ లో అంతరాయం

**– పట్టించుకోని సదరు సంస్థ**

**–ఇబ్బందులు పడుతున్న వినియోగదారులు.**

గుండాల, సూర్య (మేజర్ న్యూస్) గుండాల మండల వ్యాప్తంగా ఎయిర్టెల్ నెట్వర్క్ లో సోమవారం అంతరాయం ఏర్పడింది. ఉదయం నుండి సాయంత్రం వరకు ఎయిర్టెల్ నెట్వర్క్ అంతరాయంతో చరవాణిలు పనిచేయలేదు. ఈమధ్య కాలంలో తరచుగా ఎయిర్టెల్ నెట్వర్క్ లో అంతరాయం ఏర్పడుతున్న సదరు సంస్థ పట్టించుకోవడంలేదని, ఎక్కువగా వినియోగదారులు ఉన్న మండలంలో సంస్థ తరఫున బాద్యులను నియమించలేదని, సమస్యను ఎవరికి తెలపాలో అర్థం కావడం లేదని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సదరు సంస్థ ఎయిర్టెల్ నెట్వర్కు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.



## ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా లెనిన్ 154వ జయంతి వేడుకలు.

కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)– పట్టణ పరిధిలోని సిపిఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ (అఖిల భారత యువజన సమాఖ్య) ఆధ్వర్యంలో ఘనంగా లెనిన్ 154వ జయంతి వేడుకలను ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల భూపేష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.కె ఖయ్యూం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోవియట్ రష్యా కమ్యూనిస్టు యోధుడుగా పిలవబడే లెనిన్ ఏప్రిల్ 22, 1870లో జన్మించారని, చిరుప్రాయంలోనే రష్యాలోని జారు చక్రవర్తుల ఆగడాలను అరికట్టి 1917లో అక్టోబర్ విప్లవం తో అక్కడ నూతన ప్రభుత్వాన్ని నిర్మించారని తెలిపారు. పోరాటం లేనిదే సోషలిజం సాధ్యం కాదని యావత్ ప్రపంచానికి తెలియజేసిన గొప్ప విప్లవకారుడు లెనిన్ అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు ఎస్.కె రసూల్ పాషా, తిప్పారపు యశ్వంత్, లింగాల సత్యచరణ్, తిప్పారపు జస్వంత్, బి.నరేష్, ఎం. రణధీర్, చింటూ, జావిద్ ,సురేష్, కాజా తదితరులు పాల్గొన్నారు.



## నేడు ఎంపీ అభ్యర్థి నామినేషన్ కు కదలిరండి.



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – నేడు మహబూబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఎంపీ అభ్యర్థిగా మాలోత్ కవిత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బి ఆర్ఎస్ పార్టీ తరఫున ఉదయం 10 గంటలకు నామినేషన్ వేస్తుందని టేకులపల్లి మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్ సోమవారం తెలిపారు. టేకులపల్లి లో ఆయన విలేకరులతో మాట్లాడారు. నామినేషన్ కు టేకులపల్లి మండలం బి.ఆర్.ఎస్.పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు , కార్యకర్తలు కదిలి రావాలని పిలుపునిచ్చారు.

# ప్రజాయుద్ధ పంథానే భారతదేశానికి విముక్తి మార్గం





**సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు .**

ఇల్లందు టౌన్,సూర్య( మేజర్ న్యూస్) - దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పందానే భారతదేశానికి విముక్తి మార్గమని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరు మధు అన్నారు. మార్క్సిస్టు మహోపాధ్యాయులు లెనిన్ జయంతి, సీపీఐ(ఎం-ఎల్ ) ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా సోమవారం ఇల్లందు సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయం వద్ద ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు మాట్లాడుతూ భారతదేశంలో విప్లవ కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి నేటికీ 55ఏళ్లు పూర్తవుతున్నాయని, ఆ స్ఫూర్తితో దేశంలోని అసమానతలపై ఉద్యమించాలన్నారు. నక్సల్బరీ, శ్రీకాకుళం, గోదావరిలోయ పోరాటాల ద్వారా లక్షలాది ఎకరాల భూములను పేద ప్రజలకు పంచిన చరిత్ర, దొరలు,భూస్వాములు, పెట్టుబడిదారులు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహించిన చరిత్ర విప్లవోద్యమానికి ఉన్నదన్నారు. ఈ పోరాటాల ద్వారానే అనేక చట్టాలను సాధించామని, దేశంలో అన్నీ అంతరాలను తొలగించి సమసమాజ స్థాపన కోసం పోరాడుతున్న క్రమంలో అనేకమంది వీరులు అమరత్వం చెందారని వారందరికీ ఈ సందర్భంగా జోహార్లు తెలిపారు. చారు మజుందార్, సత్యనారాయణ సింగ్, చంద్ర పుల్లారెడ్డి, పోట్ల రామనరసయ్య, నీలం రామచంద్రయ్య, బత్తుల వెంకటేశ్వరరావు,మందడి సత్తిరెడ్డి, దొరన్న, బాటన్న, ఎల్లన్న, కోటన్న, నంబూరి సీతారామారావు, సుశేన ,చింతాలక్ష్మి,మురళి, రవన్న, గణేశన్న, పూనెం లింగన్న, జన్ను , బొర్ర వీరస్వామి, పగడాల వెంకన్న లాంటి ఎందరెందరో అమరవీరులు తమ జీవితాలను ధారపోసి ఎర్రజెండాను మరింత ఎరుపెక్కిచ్చారని వారి ఆశయ సాధన కోసం పునరంకితమవ్వాలని పిలుపునిచ్చారు. లెనిన్ బోధించినట్టు బలమైన విప్లవ పార్టీ, ఐక్య సంఘటన, రెడ్ ఆర్మీ లేకుండా విప్లవం విజయవంతం కాదని, దానికి దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథానే మార్గమని, పార్టీల్లో చీలికలు ప్రజలకు ఎటువంటి లాభాన్ని చేకూర్చకపోగా పాలకవర్గాలకు తోడ్పడుతాయన్నారు. విప్లవకారుల ఐక్యత కోసం సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కృషి చేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో విప్లవకారులందర్నీ ఏకతాటి మీదకు తీసుకువచ్చి ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామన్నారు. భారతదేశంలో రోజురోజుకు నిరుద్యోగం, ఆకలి,అసమానతలు పెరిగిపోతున్నాయని దేశంలో 75 శాతం సంపద ఒక శాతం మంది కార్పొరేట్ శక్తుల దగ్గర ఉందని, పదేండ్ల మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు రుణ మాఫీలు ప్రకటిస్తూ ప్రజలపై పన్నుల భారాన్ని, ధరల భారాన్ని మోపి మళ్ళీ పార్లమెంట్ ఎన్నికల్లో మరొకసారి గెలుపొందడం కోసం మతోన్మాద బీజేపీ పార్టీ రాజ్యాంగ సంస్థలను తమ జేబు సంస్థగా వాడుకుంటుందన్నారు. సిబిఐ, ఈడీ, ఎన్ఐఏ లాంటి సంస్థలను ఉద్యమకారులు, ప్రతిపక్ష నాయకులపై ప్రయోగించి అక్రమ అరెస్టులను చేస్తు ప్రజలపై విప్లవోద్యమంపై దుర్మార్గమైన నిర్బంధాన్ని ప్రయోగించి అణిచివేయ చూస్తుందన్నారు. ప్రజల వ్యక్తిగత,మత విశ్వాసాలను, భావోద్వేగాలను రెచ్చగొట్టి ఎలాగైనా ఎన్నికల్లో గెలుపొందాలనే కుటిల రాజకీయాలు చేస్తుందన్నారు. ప్రజా ఉద్యమాలే దేశంలో ఫాసిస్ట్ ప్రమాదాన్ని ఓడించగలవన్నారు. దేశాన్ని గంప గుత్తాగా కార్పోరేట్లకు తాకట్టు పెట్టిన బిజెపి పార్టీని పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజలు పోరాడాలన్నారు.

ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు నాయకులు యల్.చిన్నస్వామి, వాంకుడోత్ శీను,కల్తీ కోటమ్మ,కల్తీ సుభద్ర, మంగ లత,గూల్ల సదయ్య, మండల వెంకన్న,రాసాల లింగం, వాంకుడోత్ మోతిలాల్, ఎల్.ధనుంజయ, వేంపల్లి వెంకటేశ్వర్లు, తారాచంద్,లాలు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ ఉచిత శిక్షణ

### -ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు'




కొత్తగూడెం సింగరేణి సూర్య ( మేజర్ న్యూస్)- కొత్తగూడెం ఏరియాలోని సింగరేణి కుటుంబాల, మాజీ సింగరేణి ఉద్యోగుల, సింగరేణి ప్రాజెక్ట్ ప్రభావిత పునరావాస, పరిసర గ్రామాల నిరుద్యోగ యువతకు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ కోర్సులపై నిర్వహించే ఉచిత శిక్షణా కోర్సులకు ధరఖాస్తు చేసుకొనవలసినదిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెలేం రాజు పత్రికా ప్రకటనలో తెలియజేశారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యం లో ప్రభుత్వ రీజినల్ డైరెక్టర్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్, ఎంటర్ ప్రెన్యూర్షిప్ సహకారంతో మొత్తం 38 వృత్తి కోర్సులలో శిక్షణ ఇవ్వబడునని ఇందులో కాస్మోరాలజీ (మహిళలు), డ్రోన్ టెక్నీషియన్, సోలార్ టెక్నీషియన్, సెల్ టెక్నీషియన్, టూ వీలర్ మెకానిక్, ఆర్క్ గ్యాస్ వెల్డింగ్, కంప్యూటర్ డిటిపి, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ కోర్సులతో పాటు మొత్తం 38 కోర్సులకు దరఖాస్తులు కొరడమైనది అని తెలిపారు. ఒక్క కాస్మోటాలజీ కోర్సుకు మినహా మిగిలిన ఇతర కోర్సులకు డిగ్రీ, డిప్లమా, ఐటిఐ, 10వ తరగతి పాస్ అయి ఉండాలని ఒక్కొక్క బ్యాచ్ కు 20 మందికి శిక్షణ ఇవ్వబడుతుందని, ఆసక్తి కలిగిన కొత్తగూడెం ఏరియా పరిసర గ్రామాలకు చెందిన 18 నుండి 42 వయసున్న యువతి యువకులు తమ దరఖాస్తులను ఆన్లైన్ వెబ్ సైట్ ద్వారా ఈనెల 30 లోపు దరఖాస్తులు చేసుకొని మరియు ప్రింట్ తీసుకున్న కాపీ, సర్టిఫికెట్స్, కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ యం.వి.టి.సి కార్యాలయం నందు సమర్పించాలని తెలియజేశారు. ఈ ఉచిత స్కిల్ డెవలప్మెంట్ కోర్సుల శిక్షణ కాలములో అభ్యర్థులకు ఎటువంటి జీతభాత్యములు ఇవ్వబడవని తెలిపారు. కావున ఇట్టి అవకాశాన్ని కొత్తగూడెం ఏరియా మరియు సత్తుపల్లి పరిసరప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు తెలియజేశారు.

## ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించిన ఎమ్మెల్యే కూనంనేని

### -విద్యుత్ పునరుద్దరణ నిర్లక్ష్యంపై ఆగ్రహం



కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్) - కొత్తగూడెం ప్రభుత్వ అసోయాత్రిలో విద్యుత్ను పునరుద్ధరించే విషయంలో విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహించడంపై ఎమ్మెల్యే కూనంనేని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం కురిసిన వర్షం, ఈదురుగాలులతో చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతో విడుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో రోగులు ఇబ్బందులు పడుతుండటంతో సోమవారం ఆస్పత్రిని సందర్శించి పరిస్తితిని సమీక్షించారు. రోగులు, వారి సహాయకులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. 24 గంటలు గడిచినప్పటికి ఆస్పత్రిలో ఎందుకు విద్యుత్ను పునరుద్దరించలేక పోయారని ప్రశ్నించారు. అత్యసర సేవాలందించాల్సిన ఆస్పత్రిపై నిర్లక్ష్యం తగదన్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేదనేది స్పష్టం అవుతుందన్నారు. ప్రాణాపాయం సమభవిస్తే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. తక్షణమే విద్యుత్ను పునరుద్రించాలని ఆదేశించారు. విద్యుత్ సమస్య ఏర్పడినప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లడంలో ఆస్పత్రి అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. ఆస్పత్రికి జనరేటర్ సౌకర్యంకోసం, ఇతర సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని చెప్పారు. కూనంనేని వెంట నాయకులు వాసిరెడ్డి మురళి, మునిగడప వెంకటేశ్వర్లు, ఎస్ కె ఫహీం, గడ్డం రాజయ్య, ప్రభాకర్, సత్యనారాయణ, కయ్యుమ్, జలీల్, హరీష్ తదితరులు ఉన్నారు.